# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

1.9.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 81 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# బీసీ బిల్లుకు మండలి ఆమోదముద్ర

## బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్య ముగిసిన మండలి

- కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించడంపై బీఆర్ఎస్ గందరగోళం
- శాసనమండలిలో హై టెన్షన్ వాతావరణం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నినాదాలు
- సభ్యులపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం
- నాలుగు బిల్లులను పాస్ చేసిన మండలి

తెలంగాణ శాసనమండలి సోమవారం ప్రారంభమైంది. అయితే సభ ప్రారంభించిన తర్వాత బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకోగా, దీన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చైర్మన్ పోడియం దగ్గర బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు.

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** తెలంగాణ శాసనమండలలో సోమవార బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తరవాత నిరవధికంగా వాయిదా పడింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు- వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. అసెంబ్లీలోకాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు.

మిగతా 2 లో

## బీసీ బిల్లుకు ఆమోదం తెలపండి

03

గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
అసెంబ్లీ ఆమోదంపై వివరణ



# కేసీఆర్ వెనక గోతులు తవ్వేది ఇద్దరే



- హరీష్ రావు, సంతోష్ వెనక రేవంత్ హస్తం
- కాళేశ్వరం కుట్రల సూత్రధాని హరీష్‌రావు
- కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని వారు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్ పాత్ర ఉందని, వారి వెనక సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

03

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బలపర్చాలి

ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

చంద్రబాబు, జగన్, పవన్‌కు సీఎం పిలుపు

02





## కేసీఆర్‌కు మరోమారు హైకోర్టులో చుక్కెదురు

- సీబీఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

.. వివరాలు 2లో

## ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

- కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు

.. వివరాలు 2లో



# సీబీఐ విచారణకు భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సీబీఐ రేవంత్‌కు ముద్దు
- గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర
- ఎక్స్ వేదికగా కేటీఆర్

సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని కేటీఆర్ చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొం టామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు.

03




# కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్‌దే బాధ్యత

## సీబీఐ విచారణకు ముందు నుంచే బీజేపీ డిమాండ్

- ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
- 22 నెలల పాటు నిర్లక్ష్యం : లక్ష్మణ్

03



02

# భారత్, రష్యాది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు.

# అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు



04

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# బీసీ బిల్లుకు మండలి ఆమోదముద్ర

మొదటి పేజీ తరువాయి

చైర్మన్ పోడియం దగ్గర బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసనమండలిలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక పేపర్లు చింపి మండలి చైర్మన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం



వద్ద నిరసన వ్యక్తం చేయొద్దని.. వారికి కేటాయించిన స్థానాల్లోనే నిరసన వ్యక్తం చేయాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసనలతో శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. శాసనమండలిలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ నినాదాలు చేసే అర్హత బీఆర్ఎస్‌కు లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చినప్పుడే తెలంగాణతో టీఆర్ఎస్ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేసిన టీఆర్ఎస్‌కు తెలంగాణ మాట పలికే అర్హత కోల్పోయిందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు.

# తెలుగువాడిగా సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

- ఆత్మప్రబోధానుసారం ఓటేయండి
- చంద్రబాబు, జగన్, పవన్‌కు సీఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటెయ్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల,పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు పలువురు ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాలన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.



# కేసీఆర్‌కు మరోమారు హైకోర్టులో చుక్కెదురు

## సీబీఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావుకు మరోమారు చుక్కెదురయ్యింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు. కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్‌లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరపు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# మహిళల అభివృద్ధిలో రోల్ మోడల్


## మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు

## మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ

## కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,సెప్టెంబర్1(ఆర్ఎన్ఎ): మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ౯ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.



# భారత్, రష్యాది బలమైన స్నేహం

## షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.



# ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

# నోటీసులపై మరో వారం గడువు కోరాం: కడియం

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** మాకు మరో వారం రోజుల గడువు ఇవ్వండి అని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. కడియం శ్రీహరి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ నుంచి తమకు నోటీసు వచ్చింది వాస్తవమేనన్నారు. సెప్టెంబర్ 2వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ గడువు సరిపోదని, ఈ గడువు తర్వాత కూడా తమకు అదనంగా మరో వారం రోజుల సమయం ఇవ్వాలని కోరగా అందుకు స్పీకర్ సమ్మతించారని ఆయన చెప్పారు. ఈ గడువులో తాము సమాధానం ఇస్తామని కడియం తెలిపారు. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని పదవ షెడ్యూలు ప్రకారం ఫిరాయించిన ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఒకవైపు స్పీకర్‌కు నోటీ-సు ఇవ్వడం, మరోవైపు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సమాధానం తెలియజేయాలంటూ నోటీసు పంపించారు.

# బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

## పోస్టర్ విడుదల చేసిన మంత్రులు

**హైదరాబాద్,సెప్టెంబర్1:** బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈ నెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ

## శాసనమండలిలో బీఆర్ఎస్ ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు. చైర్మన్ పోడియాన్ని ముట్టడించిన ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు. మండలి కార్యకలాపాలను అడ్డుకున్నారు. జై తెలంగాణ నినాదాలతో మండలిని హోరెత్తించారు. కాళేశ్వరం నివేదిక ప్రతులను చించి చైర్మన్‌పైకి విసిరి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌కు సీబీఐ వద్దు, రేవంత్‌కు సీబీఐ ముద్దు, రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా.. సిగ్గుసిగ్గు, బడేభాయ్.. చోటేభాయ్ ఏక్ హై.. కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై, వియ్ వాంట్ జస్టిస్ అంటూ అంటూ నినాదాలు చేసారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 1 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# సీబీఐ విచారణకు భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సీబీఐ రేవంత్‌కు ముద్దు
- గోదావరి జలాలపై బాబుతో కలిసి కుట్ర
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సీబీఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ఆయన సీఎం రేవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజ్ (సీఎం) కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తారట. గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సీఎం ఏం చేస్తున్నారో? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్‌వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ-మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలేని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. పద్నాలుగేళ్ల ఉద్యమంలో, పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు. సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలు-కైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనని స్పష్టంచేశారు.

# కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్‌దే బాధ్యత

- సీబీఐ విచారణకు ముందు నుంచే బీజేపీ డిమాండ్
- ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
- 22 నెలల పాటు నిర్లక్ష్యం : లక్ష్మణ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బీఆర్ఎస్ బాధ్యత వహించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సిబీఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్ఆర్ టోల్ -టెండర్లపై కాంగ్రెస్ సిట్‌ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీఆర్ భుజాలు తడుముకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను దోచుకున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని తెలిపారు.

# వారు కోరినట్లే సీబీఐ విచారణ

**నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బీజేపీదే**

**టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. బీజేపీ తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సీఎం కెసీఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటుంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బీజేపీ డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబీఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బీజేపీ నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బీఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కేసీఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే



**హరీష్ రావు, సంతోష్ వెనక సీఎం రేవంత్ హస్తం**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్‌రావు**

**కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని వారు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్ పాత్ర ఉందని, వారి వెనక సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# బీసీ బిల్లుకు ఆమోదం తెలపండి

**గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు ● అసెంబ్లీ ఆమోదంపై వివరణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష ● అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

**కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

**ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రస్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

4 కరీంనగర్ మంగళవారం 1 సెప్టెంబర్ 2025


## సంపాదకీయం



# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే!

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విభజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకుపోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహారాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ఠ మంటకలు స్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది. రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేం దుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమి షన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్.. గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటిం చారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలా లను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యం గురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్ డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మె- ్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపా లుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మిం చుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ఠ అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

- పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం
- మరోమారు నోరు పారేసుకున్న నవారో




**వాషింగ్టన్, సెప్టెంబర్ 1:** అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు-కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు- రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు- భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు- వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.



# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

**ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ**

**నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు**

**గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ- నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు- వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు- హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?. రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు


**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1:** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్టప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

**కాబూల్,సెప్టెంబర్1:** అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 8కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్



ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయి. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
1 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# రాహుల్ ద్రవిడ్‌ను జట్టు నుండి వెళ్లగొట్టారు

## ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు






రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకోవడంపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఫ్రాంచైజీలో మరింత ఉన్నతమైన పదవిని ఆఫర్ చేసినా ద్రవిడ్ స్వీకరించలేదని రాజస్థాన్ రాయల్స్ చెప్పినా.. నెటిజన్లు నమ్మడం లేదు. ద్రవిడ్ నిర్ణయాలకు ఫ్రాంచైజీ విలువ ఇవ్వకపోవడంతోనే అతను ఈ నిర్ణయం తీసుకున్నాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంజూ శాంసన్‌తో నెలకొన్న విభేదాలు కూడా కారణమని కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో నుంచి రాహుల్ ద్రవిడ్‌ను పొమ్మన లేక పొగ బెట్టారని తెలిపాడు. వచ్చే సీజన్ నాటికి కొత్త ఆలోచనలతో రాజస్థాన్ రాయల్స్ సిద్ధమవుతుందని, అందుకు అడ్డుగా ఉన్న రాహుల్ ద్రవిడ్‌కు అత్యున్నత పదవి ఆఫర్ చేసి జట్టుకు దూరం చేయాలనుకున్నదని అభిప్రాయపడ్డాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ద్రవిడ్ వ్యవహారంపై మాట్లాడిన ఏబీడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఫుట్‌బాల్ లీగుల్లో ఆటగాళ్లతో పాటు కోచ్‌లు, మేనేజర్లు కూడా తీవ్ర ఒత్తిడిలో ఉంటారు. అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలవాలని భావిస్తారు. అలా జరగకపోతే మాత్రం అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు వస్తాయి. అలాగే టీమ్‌మేనేజ్‌మెంట్ నుంచి కూడా సూటి పోటీ మాటలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రాహుల్ ద్రవిడ్ విషయంలో ఏం జరిగిందో తెలియదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం అతనికి వేరే బాధ్యతలు అప్పగించాలని ఫ్రాంచైజీ భావించింది. అయితే అందుకు ద్రవిడ్ అంగీకరించలేదు. అంటే అతన్ని హెడ్ కోచ్ పదవి నుంచి తప్పించాలని రాజస్థాన్ రాయల్స్ భావించింది. వచ్చే సీజన్ నాటికి కొత్త ఆలోచనలతో రావాలని రాజస్థాన్ భావిస్తుందేమో. అందుకోసం తమ కోచింగ్ టీమ్‌లో మార్పులకు శ్రీకారం చుట్టి ఉండొచ్చు. డగౌట్‌కు దూరం కావడం అతనికి ఇష్టం లేకపోవడం కూడా సమస్యగా మారి ఉంటుంది. అసలేం జరిగిందో ఇప్పుడు తెలియకున్నా.. భవిష్యత్తులో తప్పకుండా తెలుస్తుంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ వ్యూహాలు గొప్పగా లేవు. కొన్నిసార్లు మార్పులు కలిసొస్తాయి. కానీ ఈసారి రాజస్థాన్‌కు నష్టమే ఎక్కువ కలిగింది. ఒకరిద్దరిని మారిస్తే ఇబ్బందేమి ఉండదు. కానీ, బల్క్‌గా ఆటగాళ్లను తీసేయడమనేది చాలా ప్రభావం చూపించింది.'అని ఏబీడీ అభిప్రాయపడ్డాడు.

## డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో విరాట్‌కు నో ప్లేస్



సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్?లో బెస్ట్? ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్‌లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్?గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు. అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్?లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు. 'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసిఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు. ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్?లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్? మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్?లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.

## భారత క్రికెట్‌కు రూ. 7 వేల కోట్ల నష్టం!

### ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో నష్టాలబాట




కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో భారత క్రికెట్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. దాదాపు రూ. 7 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోనుంది. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు కారణంగా ఫాంటసీ స్పోర్ట్స్ సంస్థలు, ఆన్‌లైన్ మనీ-బేస్డ్ గేమ్ యాప్స్ పూర్తిగా తమ కార్యకలపాలను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల నుంచే భారత క్రికెట్‌కు భారీగా ప్రకటనలు వచ్చాయి. కానీ తాజా బిల్లు కారణంగా ఆ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు కారణంగా బ్రాడ్‌కాస్టర్లు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్ తీవ్రంగా దెబ్బతింటాయని అడ్వర్టైజింగ్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బిల్లు కారణంగా ఈ రంగమే అతిపెద్ద సవాల్ ఎదుర్కొనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బిల్లు కారణంగా టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 బీసీసీఐతో ఉన్న రూ. 358 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఐపీఎల్‌కు స్పాన్సర్‌షిప్ చేస్తున్న మై 11 సర్కిల్‌తో కుదిరిన రూ. 625 కోట్ల ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. డ్రీమ్ 11 నిష్క్రమణతో టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండా ఆసియా కప్ 2025 ఆడనుంది. కొత్త స్పాన్సర్ కోసం అన్వేషణ ప్రారంభించిన బీసీసీఐ.. 2025-28 కాలానికి రూ. 452 కోట్లు రాబట్టాలనే లక్ష్యంతో ఉంది. ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న ఐపీఎల్ ఫ్రాంచైజీలు కూడా తీవ్ర నష్టాలను ఎదుర్కోనున్నాయి. ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీలు ఏటా రూ. 5,000 కోట్లను ప్రకటనల కోసం ఖర్చు చేయగా.. ఇతర రియల్-మనీ గేమింగ్ ఆపరేటర్లు మరో రూ. 2000 కోట్లు ఖర్చు చేశాయి. దాంతో మనీ-బేస్డ్ ఆన్‌లైన్ గేమ్స్ కంపెనీల ప్రకటనల వ్యయం రూ. 7,000 కోట్లకు చేరుకుంది. భారత క్రికెట్‌కే కాకుండా ఇతర క్రీడలకు, ఫ్రాంచైజీ లీగ్స్‌తో పాటు డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ గూగుల్, మెటా భారీ నష్టాలను ఎదుర్కోనున్నాయి. భారత ప్రకటనల పరిశ్రమ కూడా కుదేలవ్వనుంది. భారతదేశ స్పోర్ట్స్ మీడియా ఎకో సిస్టమ్‌లో అతిపెద్ద ఆపరేటర్ అయిన జియోస్టార్ భారీగా నష్టపోయే అవకాశం ఉంది.

## లలిత్ మోదీపై హర్భజన్‌సింగ్ ఫైర్!



ఐపీఎల్ మాజీ ఛైర్మెన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది. తాజాగా ఈ వీడియోపై స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఈ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్ళీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు. ఇప్పటికీ ఆ ఘటన పట్ల నేను సిగ్గుపడుతున్నాను. నేను ఘోర తప్పిదం చేశాను. మనుషులన్నప్పుడు తప్పులు చేయడం సహజం. అందులో నేను ఒకటి చేశాను. ఇలాంటి పొరపాట్లు మళ్లీ చేయకుండా చూసుకోవాలని ఆ గణేశుడిని కోరుకున్నాను.'అని హర్భజన్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

## 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్

క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్?గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్?లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్? మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్?లో బాక్సింగ్? రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు. ఈ గేమ్?లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు. 1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్?లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్? పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హోరాహోరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్? రెస్ట్? తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్?ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు. జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్?గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

## క్వార్టర్స్ చేరిన అల్కరాజ్, జకోవిచ్, సబలెంకా!

ప్రతిష్టాత్మక గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో టాప్ సీడ్ ఆటగాళ్లు కార్లోస్ అల్కరాజ్, నోవాక్ జకోవిచ్, టేలర్ ఫ్రిట్జ్, అరీనా సబలెంకా, జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్ చేరారు. జర్మనీ స్టార్, మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-4, 6-7(7/9), 4-6, 4-6 తేడాతో 25వ సీడ్ ప్లేయర్ ఫెలిక్స్ అలియాసిమ్(కెనడా) చేతిలో ఓటమిపాలయ్యాడు. తొలి సెట్ గెలిచి శుభారంభం చేసిన జ్వెరెవ్ ఆ తర్వాత తడబడ్డాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం కల్పించాడు. దాంతో వరుసగా మూడు సెట్లు నెగ్గిన అలియాసిమ్.. జ్వెరెవ్‌పై సంచలన విజయాన్నందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అలియాసిమ్ 10 ఏస్‌లతో పాటు 50 విన్నర్లు కొట్టాడు. మరో మ్యాచ్‌లో 7వ సీడ్, సెర్బియా దిగ్గజం నోవాక్ జకోవిచ్ 6-3, 6-3, 6-2 తేడాతో జర్మనీకి చెందిన క్వాలిఫైయర్ జెన్-లెనార్డ్ స్ట్రఫ్‌పై సునాయస విజయాన్నందుకున్నాడు. గంట 50 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. సర్వీస్‌లను సులభంగా గెలుచుకుంటూ ముందుకు సాగాడు. జకోవిచ్ ముఖ్యంగా తన రిటర్న్ గేమ్ మీద ఫోకస్ పెట్టాడు. స్ట్రఫ్ సర్వీస్‌ను చాలాసార్లు బ్రేక్ చేసిన జకోవిచ్.. స్ట్రఫ్‌ను ఏ దశలోనూ కోలుకోనివ్వలేదు. ఇక స్ట్రఫ్ పవర్‌ఫుల్ ఫోర్‌హ్యాండ్, సర్వీస్‌తో జకోవిచ్‌ను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినా.. జకోవిచ్ తన డిఫెన్స్, వ్యూహాత్మక షాట్‌లతో వాటిని తిప్పికొట్టాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టగా.. 2 డబుల్ ఫాల్ట్స్, 15 అనవసర తప్పిదాలు చేశాడు. మరోవైపు స్ట్రఫ్ 10 ఏస్‌లతో పాటు 28 విన్నర్లు కొట్టాడు. 4 డబుల్ ఫాల్ట్స్, 35 అనవసరం తప్పిదాలు చేశాడు. స్పెయిన్ స్టార్, రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ 7-6 (3), 6-3, 6-4 తేడాతో ఫ్రెంచ్ ప్లేయర్ ఆర్థర్ రిండర్‌క్నెచ్‌పై విజయం సాధించాడు. 2 గంటల 15 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి సెట్‌లో కొద్దిగా పోటీ ఎదురైనప్పటికీ టై-బ్రేక్‌లో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. పవర్‌ఫుల్ ఫోర్ హ్యాండ్ షాట్స్‌తో పాటు వేగవంతమైన కదలికలతో ప్రత్యర్థిని నిలవరించాడు. చాలా సునాయసంగా రెండో, మూడో సెట్‌లను గెలుచుకొని మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..








# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్


## హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో ఎవరు హీరోయిన్ అనే సస్పెన్స్‌కు నిర్మాత క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్‌గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట.

# కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు: నాగ్ అశ్విన్



'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది.తాజాగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. 'కల్కి 2898 ఆఉ'లో ప్రభాస్, దీపికా పదుకోనతో పాటు- బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ లు కీలక పాత్రల్లో కనిపించారు.



# ఇక ఏడాదికో సినిమా చేస్తా

## ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వం-ఁసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.



# విమెన్ పవర్‌ను పురుషులే గుర్తిస్తారు

## తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో గ్లామర్ రోల్స్ నుంచి వైవిధ్యమైన పాత్రల వరకు తనదైన ముద్ర వేసుకున్న నటి తమన్నా భాటియా. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. సాధారణంగా మహిళలు తమ శక్తిని తాము గుర్తించకపోవచ్చని, కానీ జీవితంలో ఉన్న అద్భుతమైన పురుషుడు దాన్ని ప్రతిబింబంగా చూపిస్తారని ఆమె భావన వ్యక్తం చేసింది. తన జీవితంలో అలాంటి వ్యక్తులు ఉన్నారని ఆమె చెప్పిన తీరు, స్పష్టంగా నటుడు విజయ్ వర్మ గురించి అని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ వర్మ తన జీవితంలోకి వచ్చాక తమన్నా నిజంగానే ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా కనిపించింది. అయితే తర్వాత వారి కెరీర్ ప్రెజర్ కారణంగా విభేదాలు వచ్చి విడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ జంట ఒకరిపై ఒకరు నెగెటివ్‌గా మాట్లాడకుండా, పరస్పర గౌరవంతో సంబంధాన్ని ముగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తమన్నా వ్యాఖ్యల్లో అర్థం చేసుకునే స్వభావం ఇప్పుడు మహిళలకు ఒక ప్రేరణ గా మారుతోంది. సాధారణంగా బ్రేకప్‌ల తర్వాత, మీడియా ఎదుట ఏ జంట అయిన అగౌరవంగా మాట్లాడతారు.. కానీ తమన్నా తన భావాలను చెప్పిన తీరు మెచ్చుకోదగినయి. మొత్తానికి, ఈ వ్యాఖ్యలు తమన్నా వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా, ఆమె లోని మ్యాచ్యూరిటీ- ని కూడా హైలైట్ చేశాయి.

# శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

## జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు



శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు- తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు- బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు- పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు- వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ- వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ-వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 సెప్టెంబర్ 2025
7

# జడ్.పి.టీ.సీ-ఎం.పి.టీ.సీ ఎన్నికలకు రంగం సిద్ధం.!

- పోలింగ్ స్టేషన్ లు జాబితా రెడీ కోసం షెడ్యూల్ విడుదల
- సెప్టెంబర్ 6న పోలింగ్ కేంద్రాల ప్రాథమిక జాబితా
- సెప్టెంబర్ 8న పార్టీలతో చర్చలు %-% సూచనల స్వీకరణ
- సెప్టెంబర్ 9న అభ్యంతరాల గడువు %-% పరిష్కారం

ఇక పంచాయతీ సమరం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** "తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టిఎస్ఇసి) 2025 సంవత్సరానికి గాను మండల పరిషత్ టెర్రిటోరియల్ కానిస్టిట్యుయెన్సీలు (ఎంపిటిసి), జిల్లా పరిషత్ టెర్రిటోరియల్ కానిస్టిట్యుయెన్సీల (జడ్పిటీసి) ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధీకరణ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది..."

## ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు-షెడ్యూల్ విడుదల

మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎన్నికల నిర్వహణలో కీలకమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం (టిఎస్ఇసి) సర్క్యులర్ జారీ చేసింది. జిల్లా స్థాయిలో అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను వేగవంతం చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి తగిన పోలింగ్ కేంద్రాల కేటాయింపు జరిగేలా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

## సెప్టెంబర్ 6న పోలింగ్ కేంద్రాల ప్రాథమిక జాబితా

ఎన్నికల ప్రక్రియలో మొదటి దశగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను సెప్టెంబర్ 6న మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) సిద్ధం చేస్తారు. అసిస్టెంట్ డివిజనల్ ఎన్నికల అధికారులు (ఏడీఈఏలు) సమన్వయం చేస్తారు. జిల్లాకలెక్టర్ ఆమోదం తర్వాత ఈ జాబితా ప్రజల ముందుకు వస్తుంది. ఈ జాబితాలో ప్రతి మండల పరిధిలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉండబోతున్నాయో స్పష్టత రానుంది.

## పార్టీలతో చర్చలు-సూచనల స్వీకరణ

ఎన్నికల్లో పాల్గొనబోయే రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు సెప్టెంబర్ 8న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. అదే రోజు మండల స్థాయిలో ఎంపీడీఓలు, ఏడీఈఏలు స్థానిక రాజకీయ నాయకులతో చర్చలు జరిపి ప్రజలకు సౌకర్యంగా పోలింగ్ కేంద్రాల కేటాయింపు జరిగేలా ప్రణాళిక వేస్తారు.

## అభ్యంతరాల గడువు%-%పరిష్కారం

పోలింగ్ కేంద్రాలపై క్లెయిమ్స్, అభ్యంతరాలు సమర్పించేందుకు సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు గడువు ఇచ్చారు. అభ్యంతరాలు అందిన తర్వాత వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారు. సూచనల పరిష్కారం, క్లెయిమ్స్ నివారణ సెప్టెంబర్ 9న పూర్తవుతుంది. దీంతో ఎలాంటి సమస్యలు లేకుండా తుది జాబితా సిద్ధం అవుతుంది.

## తుది జాబితా 10న విడుదల

ప్రాథమిక జాబితా, అభ్యంతరాల పరిష్కారం తర్వాత పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సెప్టెంబర్ 10న జిల్లా ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. ఈ తుది జాబితా ఆధారంగానే మిగతా ఎన్నికల ఏర్పాట్లు పూర్తవుతాయి. ఓటర్ల సౌకర్యం, భద్రత దృష్ట్యా కేంద్రాల ఏర్పాటు జరుగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## జిల్లాల్లో అధికారులు సన్నాహాలు

జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో ఇప్పటికే రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల సమన్వయంతో భద్రతా చర్యలపై చర్చలు జరిగాయి. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్న దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది. ఎన్నికల రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే విభాగాల మధ్య సమన్వయం పెంచాలని కలెక్టర్లు సూచనలు ఇచ్చారు.

## ముఖ్యమైన తేదీలు

పోలింగ్ కేంద్రాల ప్రాథమిక జాబితా విడుదల: 06.09.2025 రాజకీయ పార్టీలతో సమావేశం: 08.09.2025 క్లెయిమ్స్, అభ్యంతరాల గడువు: 06%-08.09.2025 అభ్యంతరాల పరిష్కారం: 09.09.2025 తుది జాబితా విడుదల: 10.09.2025 ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని, ప్రతి పోలింగ్ కేంద్రం ప్రజల సౌకర్యాన్నే దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# భారీ ఎత్తున సెల్లార్ అక్రమ భవనా నిర్మాణాలు

- అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.

**(నేటి సాక్షి)శంషాబాద్ :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా నిర్మిస్తున్న. అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తొండుపల్లి గ్రామం కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి గ్రామస్తులు ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ అన్ని పర్మిషన్లు ఉన్నాయి అంటూ ఎలాంటి పర్మిషన్ లేకపోయినా నిబంధనలు ఉల్లంఘించి సెల్లార్ తో కూడి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 111జీవో నిబంధన మేరకు ఎలాంటి సెల్లార్లు భవన నిర్మాణాలు నిర్మించకూడదు. అయినప్పటికీ పరిసర ప్రాంతాల్లో నిబంధనలు తుంగలో తొక్కి సెల్లార్ పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవాడు చిన్న ఇల్లు కట్టుకుంటే నిబంధనలు అంటూ ఆగమేఘాల వాళ్లపై ప్రతాపం చూపిస్తారు అధికారులు. మరి ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున అధికారులు ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కి పెద్ద మొత్తంలో భవన నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు ఉదాసీనత వైఖరి అనుసరిస్తున్నారో తెలపాలని డిమాండ్ చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా నిబంధనలు విస్మరించి నిర్మించే అక్రమ నిర్మాణాలపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇష్టానుసారంగా ఫెర్టిలైజర్ దుకాణాలు

- లైసెన్స్ ఒకరిది వ్యాపారం మరొకరిది...
- లైసెన్స్ ఒకటి దుకాణాలు మూడు..
- మొద్దు నిద్రలో వ్యవసాయ అధికారులు..? అంతా కాసుల కక్కుర్తి కేనా?
- అన్నదాతపై ప్రేమ మైన ఉందా..

**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** ముందు చూస్తే నుయ్యి.. వెనుక చూస్తే గొయ్యి అనే పరిస్థితుల్లో ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులపై నిలువు దోపిడీ, అధిక ధరల వలన ఫర్టిలైజర్ షాపుల ఆగడాలను భరించలేకపోతున్నామని రైతులు కన్నీటి పర్వతంగా విలపిస్తున్నారు. మునగాల మండలంలో అధిక శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడే జీవిస్తున్నారు. రైతే రాజు అని పిలువబడే సామెతలు ఏమాత్రం నిజం లేదు. నిస్వార్థంగా భూమిని నమ్ముకొని చమటను ధారపోసి పంటలు పండించి అన్నం పెడుతున్న రైతులకు ఎవరైనా రుణపడి ఉండాల్సిందే కానీ దానికి విరుద్ధంగా ఫర్టిలైజర్ షాపు యజమాన్యాలు మాత్రం రైతుల నడ్డి విరుస్తున్నారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు తమ స్వలాభం కోసం రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా లైసెన్సులు ఒక్కడిది లాభాలు మరొకరిది. మునగాల మండలంలోని అన్ని గ్రామాలలో పుట్టగొడుగుల్లా ఫర్టిలైజర్ షాపులు నడిపిస్తున్నారు. కానీ అందులో లైసెన్స్ ఒక్కరి పేరు మీద వ్యాపారం మరొకరు.ఎటువంటి అర్హత అవగాహన అనుభవం లేకుండానే రైతులకు చీడపురుగు నివారానికై ఇవ్వల్సిన మందులు ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులను మాయమాటలు చెప్పి అధిక లాభాల కోసం కక్కుర్తి పడి తమ షాపులో ఉన్న పెస్టిసైడ్స్ మందులను రైతులకు అంటబెట్టి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతన్నలు కొంతమంది నిరక్షరాస్యులు కావడంతో ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా రైతుల శ్రమను నిలువు దోపిడి చేస్తున్నారు. యూరియా ఒక బస్తాకి రూ.266 లకే అమ్మవలసి ఉండగా రూ. 350లకి అమ్ముతూ అదనంగా రూ.90 లు ఒక్క బస్తా పై నిలువు దోపిడీ చేస్తున్నారు. అడుగు మందు పై అదే తంతు.గడ్డి మందు తెలంగాణ రాష్ట్రంలో నిషేధం ఉండగా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. గడ్డి మందు ఒక్క లీటరు ధర రూ. 350 ఉండగా రూ.750 రూపాయలు దండుకుం టున్నారు. పొటాషియం రూ.1150 ధర ఉండగా రూ. 1500 ధరకు అమ్ముకుంటున్నారు. ఇక పిచికారి మందులపై దేవుడెరుగు.ఫర్టిలైజర్ షాపులో యజమానులు అందులో పనిచేసే వర్కర్లు ఎటువంటి అర్హత లేకున్నా చలామణి అవుతూ రైతుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, మండలంలోని ప్రజలు ఆయా గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు.

## లైసెన్స్ ఒకరిది వ్యాపారం మరొకరిది

లైసెన్స్ ప్రమాణాలను పాటించకుండా ఫెర్టిలైజర్ షాప్ యజమానులు ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని అధికారులు మాత్రం చోద్యం చేస్తున్నారని మండలం లోని ప్రజలు అంటున్నారు. పట్టించుకోవలసిన వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పెర్టిలైజర్ యజమానులకు వత్తాసు పలుకుతున్నారని మండలంలోని రైతులు మండిపడుతున్నారు. బయో మందులపై నియంత్రం ఉన్నప్పటికీ బయో మందులు ఇచ్చి రైతులకు అంటగడుతున్నారు. ఎవరైనా రైతులు బయో మందులు నిషేధంలో ఉందిగా అడిగితే కోర్టు ఆర్డర్ ఉందని చెప్తూ అన్నదాతలను నమ్మించి దుకాణదారులు మాత్రం గడ్డి తింటున్నారు. మండలంలోని అధిక శాతం రైతులు సొంత పెట్టుబడి లేక అప్పు దొరకక ఫెర్టిలైజర్ దుకాణదారుల వద్దకు వెళ్తే అధిక ధరలతో పాటు వడ్డీ కూడా గుద్దు తున్నారని రైతులు కన్నీరు పెడుతున్నారు. ఏ డి ఏ, ఏవోలు క్రింది స్థాయి అధికారులు కాసులకు కక్కుర్తి పడి గ్రామాలలో వ్యాపారం కొనసాగిస్తున్న బూటకపు ఫెర్టిలైజర్ యజమాన్యాల పై చర్యలు తీసుకున్న రోజులు లేవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఈ ఓ, పరిస్థితి మరింత భిన్నంగా ఉండగా గ్రామాల్లో అవగాహనతో పాటు అందుబాటులో ఉండడని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు అధికారులకు సమాధానం కోసం ఫోన్ చేస్తే స్పందించారని తెలిపారు. గ్రామాలలో ఫెర్టిలైజర్ దుకాణాలు పుట్టగొడుగుల వెలిశాయని వాటిపై నియంత్రం లేకపోవడం ఎంత విచారకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**నేటి సాక్షి గన్నేరువరం :** (బుర్ర అంజయ్య గౌడ్ ): తిమ్మాపూర్ మండలంలోని గన్నేరువరం కస్తూర్బా విద్యాలయంలో ఆరవ తరగతి లో 26, ఏడవ తరగతి లో 10, సీట్లు ఎనిమిదవ తరగతి లో 14 సీట్లు ఖాళీ గా ఉన్నట్లు కస్తూరిబా కే మధులత తెలిపారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గన్నేరువరం ఎంఈఓ రామయ్య గారు తెలిపారు

# దూదేకుల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** దూదేకుల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సమావేశమైన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎం.డీ.రహీం పాషా, కార్యదర్శిగా ఎం,డి అన్వర్, కోశాధికారిగా మహమ్మద్ జాకీర్ హుస్సేన్ , ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖుద్దూస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రహీంపాషా మాట్లాడుతూ సంఘాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నూతన సభ్యులను సత్కరించారు.

# ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ ఏరువీందర్ గౌడ్

**నేటి సాక్షి ఆత్మకూర్ :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో త్మకూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వక కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మం డలంలోని కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఉత్సాహంగా పనిచేసి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లతో సహా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని సూచించారు.

# సిపిఎస్ ధర్నాకు భారీగా హాజరైన పిఆర్టియు నాయకులు

**నేటిసాక్షి కరీంనగర్ :** ప్రోగ్రెస్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలి అనే డిమాండ్ తో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో హాజరయ్యారు. కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎంతోమంది ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో పెద్ద ఉపాధ్యాయ సంఘం గా ఉన్న పి ఆర్ టి యు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కార మయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటుందని నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన నిలుస్తుందని తెలియజేశారు. తెలంగాణ ఉద్యమం తర్వాత ఇంత భారీ ఎత్తున ధర్నా చౌక్ ఎవరు తరలి రాలేదని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు

# క్రుంకుమార్చన పూజ కార్యక్రమం

**నేటి సాక్షి చేర్యాల:** చేర్యాల మున్సిపల్ పరిధి లో శ్రీనగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి. కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని మహిళలందరూ హాజరై కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.నిజమైన పండుగని. మహా అన్న ప్రసాదం దాత గంజి శ్రీనివాస్, కుంకుమ పూజ దాత శాకంపల్లి నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్రె శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అందే సుధాకర్ రెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి పెంటపర్తి కొండల్ రెడ్డి ఓ రాజిరెడ్డి గంజి రాజు భైర నరహరి సల్లారపు మహేందర్ రెడ్డి చింతల వేణుగోపాల్ రెడ్డి మన్నె సత్య వర్ధన్ శ్రీ నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

8

మంగళవారం

2 సెప్టెంబర్ 2025


# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు-31
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం కాపాడకపోతే అభివృద్ధి వ్యర్థం

## కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరోగ్య సేవలు కూలిపోతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అసెంబ్లీలో మండిపడ్డారు. సెప్టెంబర్ -1 ఉదయం నుంచే ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఐదు లక్షల రూపాయల నుండి పది లక్షలకు పెంచుతామని ఎన్నికల సమయంలో గొప్పలు చెప్పి ఇప్పుడు సాధారణ బిల్లుల చెల్లింపులు కూడా జరగకపోవడం బాధాకరమని ఎద్దేవా చేశారు.

### ఆరోగ్యశ్రీ నిలిచిపోవడం- ప్రజలకు భారీ ఇబ్బంది

'ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్సే ఆగిపోయింది. కనీసం బిల్లులు కూడా ఇవ్వకపోతే రోగులు ఎక్కడికి వెళ్ళాలి.? ఇలాంటి పరిస్థితుల్లో 'మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్' గురించి మాట్లాడటం అవసరం ఏమిటి?' అని సంజయ్ ప్రశ్నించారు.

### మెట్‌పల్లి, కోరుట్ల ఆసుపత్రుల్లో సమస్యలు

తన నియోజకవర్గంలోని మెట్‌పల్లి, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను ఎన్నిసార్లు ప్రస్తావించినా ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. '22 నెలలుగా వరుసగా చెబుతున్నా ఒక్క పని జరగలేదు. మెట్‌పల్లి హాస్పిటల్ పనులు 75 శాతం పూర్తయ్యాయని మంత్రి గారు నా ముందే అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఒక్క ఇటుక కూడా పేర్చలేద'ని విసుగు వ్యక్తం చేశారు.

### ఆశా వర్కర్ల జీతాలపై ఆగ్రహం

'మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు 2,500 రూపాయల జీతాన్ని 10,000 రూపాయలకు పెంచాం. మీరు 18,000 చేస్తామని మాట ఇచ్చి చేయట్లేదు. ఫీల్డ్ వర్క్ అన్నీ ఆశా వర్కర్లపై ఆధారపడి ఉంటాయి. వెంటనే వారికి జీతాలు పెంచాల'ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

### మందుల కొరత

ప్రజలు ప్రైవేట్ వైద్యంపై ఆధాం ˇపడుతున్నరు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని, కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మందులు కూడా లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'కోరుట్ల హాస్పిటల్ రెండు సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. కానీ ఒక్క సిబ్బంది కూడా నియమించలేదేంటి? వెంటనే స్టాఫ్‌ను రిక్రూట్ చేయాల'ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం తప్పనిసరి

ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు బలవంతంగా వెళు న్నారని, అందుకే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 'ప్రజారోగ్యం కాపాడకపోతే ఏ అభివృద్ధి వ్యర్థమ'ని గట్టిగా హెచ్చరించారు.

# ఐటీ రంగంలో ఆకర్షణీయమైన అవకాశాలు

- డేటాబ్రిక్స్ ఆర్కిటెక్ట్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పోస్టులకు నియామకాలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** భారతీయ ఐటీ రంగంలో ప్రతిభ కలిగిన యువతకు కొత్త అవకాశాలు సిద్ధమయ్యాయి. ప్రముఖ సంస్థలు ఇంటి నుంచే (రిమోట్) పనిచేయగల డేటాబ్రిక్స్ ఆర్కిటెక్ట్ మరియు సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/ఆర్కిటెక్ట్ పోస్టులకు నియామక ప్రకటనలు విడుదల చేశాయి. అర్హత కలిగిన వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వానిస్తున్నాయి.

డేటాబ్రిక్స్ ఆర్కిటెక్ట్ %-% 23 లక్షల ప్యాకేజీ

డేటాబ్రిక్స్ ఆర్కిటెక్ట్ పోస్టుకు కనీసం 4 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. ఎంపికైన వారికి 23 లక్షల వార్షిక వేతనం అందించనున్నారు. ప్రధాన బాధ్యతలు డేటా వేర్‌హౌస్ నిర్మాణం విశ్లేషణ, మెరుగుదల అజూర్ డేటాబ్రిక్స్, ఎడిఎఫ్, ఎడిఎల్ఎస్, సినాప్స్ ఉపయోగించి డేటా పైప్‌లైన్ల రూపకల్పన అమెరికా ఆధారిత భాగస్వాములతో అవసరాల సేకరణ, సమన్వయండేటా నాణ్యత, భద్రత, పనితీరు పర్యవేక్షణ కృత్రిమ మేధ (ఏఐ), యంత్ర అభ్యాసం (ఎంఎల్) మోడళ్లను డేటా పైప్‌లైన్లలో సమన్వయం అర్హతలు డేటాబ్రిక్స్ ఆర్కిటెక్ట్ లేదా సీనియర్ డేటా ఇంజనీర్‌గా అనుభవం పైస్పార్క్, స్కాలా, స్పార్క్ ఎస్క్యుఎల్ పరిజ్ఞానం డేటా వేర్‌హౌసింగ్ విధానాలు, క్లౌడ్ డేటా ఆర్కిటెక్చర్ అనుభవం అజూర్, డేటాబ్రిక్స్ సర్టిఫికెట్లు ఉంటే అదనపు అర్హత దరఖాస్తు పంపవలసిన ఇమెయిల్: careers@mainaviglobal.com సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ / ఆర్కిటెక్ట్ %-% ఇంటి నుంచే పని, ఒప్పందం విధానం ఈ పోస్టుకు కనీసం 8 సంవత్సరాల సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ అనుభవం, అందులో 3 సంవత్సరాల నిర్మాణం (ఆర్కిటెక్చర్) లేదా సాంకేతిక నాయకత్వం అనుభవం ఉండాలి. ప్రధాన బాధ్యతలు పైథాన్, డ్జాంగో, ఎస్క్యుఎల్ ఆధారంగా సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన కాఫ్కా, రెడిస్ తో డేటా ప్రవాహ వ్యవస్థల అభివృద్ధి డాకర్, కుబెర్నెట్స్, టెర్రాఫార్మ్ తో అనువర్తనాల రూపకల్పన, ఆటోమేషన్ గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ (జీసీపీ)లో మైగ్రేషన్ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కోడ్ నాణ్యత, నిరంతర సమీకరణ (సిఐ/సిడిఐ), సిస్టమ్ పర్యవేక్షణ పర్యవేక్షణ అర్హతలు పైథాన్, డ్జాంగో, ఎస్క్యుఎల్‌లో నైపుణ్యం కాఫ్కా, రెడిస్ అనుభవం కుబెర్నెట్స్, డాకర్, టెర్రాఫార్మ్‌లో ప్రావీణ్యం యూనిక్స్ ఆధారిత సిస్టమ్‌ల అవగాహన దరఖాస్తు పంపవలసిన ఇమెయిల్: saikeerthi.v@avowstech.com యువ ఐటీ నిపుణులకు స్వర్ణావకాశం ప్రతిష్ఠాత్మకమైన ఈ పోస్టులు పూర్తిగా ఇంటి నుంచే పని చేసే విధానంలో ఉండటం విశేషం. అర్హతలు కలిగిన వారు తక్షణం నుండి 15 రోజులలోపు చేరేందుకు సిద్ధంగా ఉండాలని సంస్థలు సూచిస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయడానికి ఆసక్తి కలిగినవారికి ఇది ఒక మంచి అవకాశం.

# ఘనంగా రేవూరి జన్మదిన వేడుకలు



- కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన
- మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.
- ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఎమ్మెల్యే రేవూరి కృషి చేస్తున్నారు.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్..

**నేటి సాక్షి ఆత్మకూర్ :** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో సోమవారం పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు ,రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ జన హృదయ నేత పరకాల నియోజకవర్గం అభివృద్ధి సారథి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ ముఖ్య మంత్రివర్యులు రేవంతన్న నాయకత్వంలో పరకాల నియోజకవర్గనికి వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభిస్తూ, సంక్షేమ పథకాలను ప్రతి పేదవారికి అందాలని నిరంతరం కృషి చేస్తూ అనతి కాలంలోనే మచ్చలేని నాయకుడు రేవూరి పేరు సంపాదించుకోవడం ప్రజలలో ఆయన పైన ఉన్న ప్రేమ అభిమానం ఎన్నటికీ చెరిగిపోదని, ప్రజాసేవకు మరింత సేవ చేస్తూ పరకాల నియోజకవర్గం ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెడుతూ ప్రజల ప్రేమను పొందుతున్న సీనియర్ రాజకీయ మన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇలాగే మరెన్నో ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ వారు మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, పరికిరాల వాసు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, బోరిగం స్వామి, ఉడుత మహేందర్, పొనుగోటి సత్యనారాయణ, వెన్నపు నాగరాజు, రజనీకర్ , రాజు, అంబటి రాజాస్వామి,, ఎనకతాళ్ల రవీందర్, ఎండి బాబు మియా (చిరు) ,అన్ని గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రెస్ క్లబ్ గణపతి వద్ద అన్నప్రసాద వితరణ



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ప్రతిష్టించిన గణపతి వద్ద సోమవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జగిత్యాల పట్టణంలోని మా కామాఖ్య హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య సుధ, హాస్పిటల్ ఎండి నరహరి ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యుడు సంబు రాజిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు టివి సూర్యం, కొత్తూరి మహేష్ కుమార్, శంకర్ శర్మ, ఎల్లాల రాజేందర్ రెడ్డి, మదన్మోహన్, శశి, నారాయణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సత్యం, వంశీ రాజేష్, హరీష్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి ఇవ్వాలి

**పెన్షన్లను పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మండల ఎంపిడిఓ . చంద్రశేఖర్,ప్రత్యేక అధికారి ఎంవి రాజు**



**నేటి సాక్షి సెప్టెంబర్ 01 పాములపాడు :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి పంపిణీ చేయాలని మండల అధికారి ఎంపిడిఓ చంద్రశేఖర్,ప్రత్యేక అధికారి ఎం వి ఎన్ రాజు సచివాలయ సిబ్బందికి సూచించారు మండలంలోని జూటూరు తుమ్మలూరు రుద్రవరం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లను లబ్ధిదారులకు త్వరితగతిన అందజేస్తూ వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వాలని అక్కడే ఉన్న సిబ్బందికి సూచించారు దాదాపుగా ఒకటే రోజు 90 శాతం పైగా పింఛన్లను పంపిణీ చేయాలన్నారు లబ్ధిదారులతో మర్యాదగా మలుచుకోవాలని ముఖ్యంగా దివ్యాంగులు వృద్ధులతో సానుభూతి చూపిస్తూ పింఛన్లను పంపిణీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ విఆర్ఓ హుస్సేన్ తుమ్మలూరు సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.**



**నేటి సాక్షి సెప్టెంబర్ 01 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 సెప్టెంబర్ 2025


# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**

**నేటి సాక్షి ఆత్మకూర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని, ఆ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూర్,దామెర మరియు గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన గ్రామ పార్టీ సమావేశాలపై గ్రామాల వారీగా వారు సమీక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టే ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో ముందుకుసాగి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.



ఈ సమావేశంలో ఆత్మకూర్,దామెర,గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేకల మందపై కుక్కల దాడి-13 మేకలు మృతి

- **బాధితుడికి మంత్రి లక్ష్మణ్ కుమార్ భరోసా**
- **10 వేల సాయమందించిన వేముల సుభాష్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. చిన్న పిల్లలను కరువడం, మేకల మందపై దాడి చేయడం వంటి సంఘటనలతో ప్రజలు భయాందోళనలు చెందు తున్నారు.ల్లె, పట్టణం, తండా ఎక్కడ చుసిన కుక్కల మందలు కనపడుతున్నాయి. కుక్క కాటు వల్ల రేబిస్ వ్యాధి సోకి చనిపోయే ప్రమాదం ఉండడంతో ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులున్నాయి.కుక్కల బాధనుండి రక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.జగిత్యాల జిల్లాలోని బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఇంద్రాల.రక్షిత్ (4)బాలుడు కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సోకి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన హృదయ విధారక సంఘటన మరువక ముందే శనివారం రాత్రి సిరికొండలో నక్క కొమురయ్యకు చెందిన 13 మేకలు కుక్కల దాడిలో మృతి చెందాయి.బుగ్గారం మండలం సిరికొండలో నక్క కొమురయ్య మేకలు మేపుకుని ఎప్పటిలాగే తన దొడ్డిలో తోలాడు.అయితే రాత్రి మేకల మందపై ఒక్కసారి కుక్కలు దాడి చేయడంతో 13 మేకలు దొడ్డిలోనే అక్కడిక్కడే మృతి చెందడంతో భాధితుడు కొమురయ్య కన్నీటి పర్యంత



మయ్యాడు.ఈ విషయాన్ని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కు స్థానికులు తెలియజేయడంతో ఆదివారం సిరికొండలోని సంఘటన స్థలానికి వెళ్లి కొమురయ్యను ఓదార్చారు.

**తక్షణ సహాయంగా..**

బాధితుడికి ₹.10 వేలు ఆర్థిక సాయం అందించిన వేముల సుభాష్ ఈ సంఘటనను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. ఆదివారం అసెంబ్లీ సమావేశం హడావిడి ఉన్నప్పటికీ సుభాష్ ఫోన్ కు స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొమురయ్యకు ఆర్థిక సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.వేముల సుభాష్ తో పాటు నాయకులు సత్యనారాయణ రావు, నర్సాగౌడ్, తదితరులు కొమురయ్యను పరామర్శించి దాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలకు బీఆర్ఎస్ నిరసన



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ అభివృద్ధి రథచక్రానికి నాంది పలికిన కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారం, కుట్రల పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వరరావుపేట రివర్స్ పంపు కేంద్రాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి సందర్శించారు. అక్కడి నుండి సేకరించిన పవిత్ర జలాలను 'తెలంగాణ తల్లి' విగ్రహానికి ఘనంగా అభిషేకం చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల తమ విశ్వాసం, భక్తిని చాటారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ, కాళేశ్వరం పట్ల కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా ఖండించారు. 'ప్రజలకు మేలు చేసే ప్రాజెక్టులపై అబద్ధపు ప్రచారం చేయడం కాంగ్రెస్ సహజ స్వభావం. కానీ తెలంగాణ ప్రజలు నిజం తెలుసుకునే స్థాయిలో ఉన్నార'ని వారు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత-సురేష్, కోరుట్ల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాళేశ్వరం తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్ట్**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 'కాళేశ్వరం కేవలం ఒక నీటిపారుదల ప్రాజెక్టు మాత్రమే కాదు, తెలంగాణ కలల సాకారం. ఈ ప్రాజెక్టు వలన లక్షల ఎకరాలకు సాగు నీరు చేరింది. ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతోంది. ప్రాజెక్టు పట్ల కుట్రలు చేయడం అనేది తెలంగాణ ప్రజల పట్లే ద్రోహమ'ని స్పష్టం చేశారు.అదే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ మోసపూరిత ఆరోపణలతో మోసపోవద్దని పిలుపునిచ్చారు.ప్రాజెక్టు ఆవిష్కరణ నుండి అమలు వరకు నిరంతర కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దూరదృష్టి వల్లే రాష్ట్రం నీటి సస్యశ్యామలం అవుతోందని గుర్తుచేశారు.రాజేశ్వరరావుపేటలో జరిగిన ఈ నిరసన కార్యక్రమం బీఆర్ఎస్ శక్తి ప్రదర్శనగా నిలిచింది. పల్లెవాసుల నుండి యువత, మహిళల వరకు అందరూ పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల తమ అనుబంధాన్ని వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్ల ఆమోదం బీసీల విజయం

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా.**

**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** తెలంగాణలో చారిత్రాత్మకంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది, ఇది రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణన్న పోరాట ఫలితంగా బీసీల సమిష్టి విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడమే లక్ష్యంగా, పంచాయతీ రాజ్ చట్టం%-%2018, పురపాలక చట్టం%-%2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లులు ప్రవేశపెట్టడం, వాటిని అసెంబ్లీ ఆమోదించడం సంతోషకరమైన పరిణామమన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లులకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం కావడం తెలంగాణ రాజకీయ,సామాజిక చరిత్ర లో కీలక మలుపుగా నిలిచిందని, ఇది బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పునాది వేస్తుందని పొనుగోటి రంగా తెలిపారు.



# మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలంలోని వెంగళా పేట గ్రామానికి చెందిన మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది కాపు సంఘం అధ్యక్షునిగా తోట లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా తోట పెద్ద గంగన్న, ప్రధాన కార్యదర్శిగా గురుజల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా చెట్ల కిషన్ చెట్ల కిషన్, కోశాధికారిగా గురజాల రవి, సహాయ కోశాధికారిగా పూర్తి మహేష్ రైటర్స్ రాజు సంతోష్ సహాయ రైటర్ గా జనార్ధన్ ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలోయపేట గ్రామానికి సంబంధించిన మున్నూరు కాపు సంఘాన్ని అభివృద్ధి పరిచే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు తన అధ్యక్ష ఎన్నికలకు కృషి చేసినటువంటి కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# ఎన్టీఆర్ భరోసా వితంతువు పెన్షన్ పంపిణీ

**నాయకులతో కలిసి పంపిణీ చేసిన మాజీ సర్పంచ్.టేకూరి.రామసుబ్బమ్మ**



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 01 :** పాములపాడు మండలం లో వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ:ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,గ్రామ కమిటీ అధ్యక్షులు టేకురి రామసుబ్బమ్మ , మాట్లాడుతూ ప్రతి నెల 1 వ తేదిన ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం మనది అని తెలియజేశారు.అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచి ప్రతి ఇంట్లో వెలుగులు నింపిన ఏకైక ప్రభుత్వంలో మనం ఉన్నందుకు చాలా గర్వంగా ఉంది అని కొనియాడారు.పెన్షన్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రామసుబ్బమ్మ గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్, మొగిలి కో కన్వీనర్ సిరిగిరి ప్రసాద్ మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**డాక్టర్. టేకూరి. నాగేశ్వరరావు స్పాన్సర్ చేసిన టీమ్ ఘన విజయం.**



**నేటి సాక్షి :వేంపెంట సెప్టెంబర్ 01 :** సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో సింగపూర్ డాక్టర్ టేకూరి నాగేశ్వరావు స్పాన్సర్ చేసిన తెలుగు వారియర్స్ టీమ్ ఘన విజయం.సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో సింగపూర్ టేకూరి నాగేశ్వరావు , స్పాన్సర్ చేసిన టీమ్ తెలుగు వారియర్స్ విజేతగా నిలిచారు.ఇంత గొప్పగా విజయం సాధించి క్రీడాస్ఫూర్తిని నిలిపిన తన టీం సభ్యులను టేకూరి నాగేశ్వరావు ,భారతీయులు అభినందించారు.అనంతరం సింగపూర్ క్రికెట్ నేషనల్ కోచ్ సారిక ప్రసాద్ చేతుల మీదుగా క్రీడాకారుల కు ట్రోఫీని అందుకోవడం చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. తెలుగు వారియర్స్ క్రికెట్ టీం మెంబెర్స్-కెప్టెన్ రామ్, మెంబర్స్- సురేష్, రామచంద్ర, శ్యామ్, వాసు, మనోహర్, సంతోష్, బాబు, రవితేజ, శేఖర్, దుర్గ, నాగేష్, కిషోర్, సతీష్ ఈ కార్యక్రమంలో పలువూరు సింగపూర్ తెలుగు సమాజం మాజీ అధ్యక్షులు,తణుకు ఎమ్మెల్యే అరిమెల్లి రాధాకృష్ణ గారు, మేడ్చల్ మల్లారెడ్డి గారు ,జబర్దస్త్ టీమ్స్,ఢీ యశ్వంత్ టీం, సింగర్స్ , రాజకీయ నాయకులు, సినీ తారలు,సెలెబ్రిటీలు అందరు పాల్గొని సింగపూర్ తెలుగు సమాజానికి మా యొక్క సహకారం ఎల్లపుడు ఉంటుందని నిరూపించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఫేక్ ఎన్జీవోపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆగ్రహం

- **తెలంగాణలో ఫేక్ ఎన్జీవోపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆగ్రహం**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) పేరుతో తెలంగాణ రాష్ట్రంలో ఒక ఫేక్ ఎన్జీవో నడుస్తోందని గుర్తించిన అసలు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. తమకు ట్రేడ్‌మార్క్, కాపీరైట్స్ మరియు నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ (ఎన్‌సిటి) గుర్తింపు ఉన్న పరిస్థితుల్లో, అదే పేరుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఫేక్ సంస్థపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### పోలీసులకు ఫిర్యాదు

డాక్టర్ సంపత్‌కుమార్ ఇప్పటికే తెలంగాణ డీజీపీ, జగిత్యాల ఎస్పీ, జగిత్యాల టౌన్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు సమర్పించారు. అలాగే అన్ని ఆధారాలతో కూడిన ఫిర్యాదును నేషనల్ కమిటీ తరఫున రిజిస్టర్ పోస్టు ద్వారా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ముంబై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో కేసు నం.19035/2025 కింద ఈ వ్యవహారం విచారణలో ఉందని వివరించారు.

### ఫేక్ సంస్థల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం

ఫేక్ సంస్థల వల్ల ప్రభుత్వ అధికారులకు, అమాయక ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంస్థ పేరును వాడుకుంటూ మోసపూరిత కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఇన్‌ఛార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నేషనల్ కమిటీ సభ్యులు జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి అన్ని ఆధారాలతో కూడిన ఫిర్యాదు సమర్పించారు. అధికారులు దీనిపై స్పందిస్తూ %–% తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన సంస్థపై తక్షణమే క్యాన్సిలేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని, అవసరమైతే పై అధికారులకు నివేదించి రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఆ ఫేక్ ట్రస్ట్ వ్యవహారంలో ఐలినేని శ్రీనివాస్, నక్క గంగారం, గలిపెల్లి గంగా ప్రసాద్ అనే ముగ్గురు వ్యక్తులు ఫౌండర్స్‌గా ఉన్నట్టు తేలిందని తెలిపారు. ఈ రికార్డులన్నింటినీ ముంబై హైకోర్టుకు సమర్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకటించింది.

### కాపీ రైట్ ఉన్నా కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం నేరం

'ఒకే పేరుతో ట్రేడ్‌మార్క్, కాపీరైట్ ఉన్నా కూడా మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం పూర్తిగా నేరం. ఇటువంటి చర్యలు సహించబోమని, స్వయంగా క్యాన్సిలేషన్ చేసుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవ'ని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదను స్వప్న (సౌత్ తెలంగాణ చైర్మన్), బండ్ల రమేష్ (జిల్లా అధ్యక్షుడు %–% సూర్యాపేట), నవిలె నాగయ్య (జిల్లా వైస్ ప్రెసిడెంట్ %–% సూర్యాపేట), రగండ్ల సైదులు (జిల్లా కన్వీనర్ %–% సూర్యాపేట), దున్నపోతు కొమరయ్య (జిల్లా కో కన్వీనర్ హనుమకొండ), పట్ట అంజలి దేవి (డివిజనల్ చైర్మన్ ఉమెన్ వింగ్ కరీంనగర్), ముతంగి వసంత (డివిజనల్ వైస్ చైర్మన్ ఉమెన్ వింగ్ %–% కరీంనగర్), మహంకాళి రాజు (జిల్లా చైర్మన్ %–% జగిత్యాల) తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో మెరిసిన 'గ్రీన్ వుడ్' విద్యార్థులు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** పిల్లలలో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కరాటే వంటి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి. అదే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ, జగిత్యాల పట్టణంలోని పవన్ అకాడమీ శోటోకాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్‌లో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరిసిపోయారు.

### ప్రతిభతో గెలుచుకున్న బెల్ట్‌లు

ఈ పరీక్షల్లో చిన్నారులు కష్టపడి సాధన చేసిన ఫలితంగా, ఒక్కొక్కరు ఒక్కో బెల్ట్‌ను అందుకున్నారు. అబ్దుల్ ముజిల్ అత్యున్నత స్థాయి అయిన బ్లాక్ బెల్ట్ సాధించగా, శైమా మెహ్రీన్, అబ్దుల్ ముక్సిత్, బైరీ ప్రభాస్‌లు మెరూన్ బెల్ట్‌లు సాధించారు. అఫీరా ఖానం, మహమ్మద్ అబుజార్, షేక్ అమన్‌లు బ్లూ బెల్ట్‌లు, అబ్దుల్ ఆది ఎల్లో బెల్ట్ సాధించారు. ప్రతి బెల్ట్ వెనుక వారి కృషి, శ్రమ, గురువుల మార్గదర్శకత్వం ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ రచ్చ (బ్లాక్ బెల్ట్ 7th డాన్), అరుముల్ల పవన్ (బ్లాక్ బెల్ట్ 5th డాన్), మాస్టర్ ఆకాష్ (బ్లాక్ బెల్ట్ 3rd డాన్), గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ మోయిన్ (డిస్ట్రిక్ట్ కరాటే వైస్ ప్రెసిడెంట్) హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను చూసి వారు సంతోషం వ్యక్తం చేస్తూ,'కరాటే ద్వారా పిల్లలు భౌతిక శక్తి మాత్రమే కాకుండా మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను సొంతం చేసుకుంటారన్నారు.

### పాఠశాల గర్వకారణం"

గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమెరియా సుల్తానా మాట్లాడుతూ ..'మా విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుత ప్రతిభ చూపుతున్నందుకు గర్వంగా ఉంది. రేపటి రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో మా పిల్లలు పెద్ద విజయాలు సాధిస్తారని నమ్మకం ఉంద'న్నారు. అధ్యాపక బృందం కూడా విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

### "తల్లిదండ్రుల ఉత్సాహం

ఈ బెల్ట్ టెస్ట్‌ను వీక్షించిన తల్లిదండ్రులు, ప్రేక్షకులు పిల్లల ప్రతిభను చూసి ఆనందపడ్డారు. 'ఇలాంటివి పిల్లల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయి. వారిని విద్యతో పాటు క్రీడల్లోనూ ముందుకు నడిపిస్తాయ'ని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో చిన్నారులలో మరింత ఉత్సాహం పెరిగింది. భవిష్యత్తులో వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మెడల్స్ సాధించాలని తమ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గురువులు కూడా అదే దిశగా శిక్షణ ఇస్తామని హామీ ఇచ్చారు.

# డిజిటల్ యుగానికి పాఠశాల విద్యార్థులే రాయబారులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక అడుగులు వేస్తోంది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం, పైజాం అకాడమీ కలిసి రూపొందించిన 'ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్' పాఠ్యపుస్తకాలు విద్యార్థుల చేతికి చేరాయి.



### సాంకేతిక పరిజ్ఞానానికి వేదిక

ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకాలలో కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, డిజిటల్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్షిప్ వంటి భవిష్యత్‌దిశ నిర్దేశక అంశాలు చోటు చేసుకున్నాయి. పిల్లలు పాఠశాల దశ నుంచే ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా రేపటి డిజిటల్ విప్లవానికి సిద్ధమవుతారని నిర్వాహకులు తెలిపారు.

### పాఠశాలలో ఘన ఆవిష్కరణ



సోమవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ గంగాధర్, ఇన్‌ఛార్జి ఉపాధ్యాయుడు కృష్ణ మోహన్, రిసోర్స్ పర్సన్లు సిహెచ్. నాగరాజు మరియు సంతోష్ పాఠ్యపుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు.

### భవిష్యత్తుకు సిద్ధం కావాలి

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ మాట్లాడుతూ..ఈ పుస్తకాలు విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంలో మొదటి అడుగులు వేయిస్తాయి. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న ఈ సమయంలో, విద్యార్థులు ఈ పాఠ్యపుస్తకాలను వినియోగించుకొని భవిష్యత్తులో ఎదురుకానున్న సవాళ్లను ధైర్యంగా ఎదు-ర్కోవాల'ని సూచించారు. రిసోర్స్ పర్సన్లు నాగరాజు, సంతోష్ మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటులో ఉండాలి. ఈ పుస్తకాలను ఆధారంగా తీసుకొని విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో మేము ఎప్పుడూ ముందుంటాం. ఇప్పటికే పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను వినియోగించి, పిల్లలను డిజిటల్ దిశగా నడిపించడానికి కృషి చేస్తామ'ని హామీ ఇచ్చారు. పిల్లల చేతికి కొత్త పాఠ్యపుస్తకాలు అందినందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. 'ఇలాంటి పుస్తకాల ద్వారా పిల్లలు పుస్తక విద్యతో పాటు డిజిటల్ పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకుంటారు. భవిష్యత్తులో గ్లోబల్ స్థాయిలో పోటీపడటానికి ఇది మైలురాయి అవుతుంద'ని వారు అభిప్రాయపడ్డారు.

# టిడిఆర్ బాండ్ల స్థలాలను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** టిడిఆర్ బాండ్లు మంజూరు చేయనున్న స్థలాలను క్షేత్రస్థాయిలో సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాను కోల్పోయిన సుమారు ఎనిమిది మంది స్థలాలకు సంబంధించిన పత్రాలతో పాటు స్థలాలను పరిశీలించారు. లీలా మహల్ కూడలి, జబ్బార్ లే ఔట్, ఉపాధ్యాయ నగర్, చింతల చేను వద్ద గల వంద అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు, సత్యనారాయణ పురం స్థలాలను ప్రాంతాలలో పరిశీలన చేశారు. అలాగే రెండు భవనాల నిర్మాణ అనుమతులను, ప్లాన్ పరిశీలించారు. కమిషనర్ వెంట డీసీపీ ఖాన్, ఏసిపి మూర్తి, టిపిఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.

# 'ప్రజాదండోర'దినపత్రిక లోగో ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సమాజంలో అసమానతలు తొలగి, సమాభివృద్ధి సాధించే దిశగా ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా నిలిచే లక్ష్యంతో ప్రారంభమవుతున్న 'ప్రజాదండోర న్యూస్' తెలుగు దినపత్రిక లోగోను సోమవారం కోరుట్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సామాజిక ఉద్యమాలకు అగ్రగామి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై లోగోను ఆవిష్కరించారు.

**ప్రజాస్వామ్య బాటలో నూతన దినపత్రిక :** కోరుట్లలోని జి ఎస్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాదండోర ప్రతినిధులు డాక్టర్ పేట భాస్కర్, టైగర్ అలీ నవాబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగు 'ప్రజాదండోర న్యూస్' సాధారణ ప్రజల గుండె చప్పుడు కావాలి. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యవసాయం, కళల రంగాల్లో అణగారిన వర్గాలకు అండగా నిలిచి, ప్రజల పక్షాన నిలబడే పత్రికగా కొనసాగాలని కోరుకుంటున్నాన'ని అన్నారు.

**ప్రజల పక్షాన వాణిగా :** ప్రజలకు ఉపయోగపడే అంశాలపై దృష్టి పెట్టి, అన్యాయాలను వెలికితీసి, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించే దిశగా పత్రిక ముందుకు సాగాలని సూచించారు. అణగారిన వర్గాల సమస్యలు వెలుగులోకి తెచ్చే వేదికగా ప్రజాదండోర న్యూస్ నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన మందకృష్ణ :** ఈ సందర్భంగా ప్రజాదండోర టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మందకృష్ణ మాదిగ, 'ఇది సామాన్యుల వాణిగా నిలవాలని, ప్రజాస్వామ్య బాటలో పత్రిక తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాన'ని అన్నారు.

# కఠిన చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ చిత్రపటాన్ని చింపి వేసిన వ్యక్తులపై..

### పెగడపల్లి ఎస్సై కిరణ్ కీ వినతి పత్రం అందజేత.




**నేటి సాక్షి పెగడపల్లి :** పెగడపల్లి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని ప్రధాన కూడలి లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చింపి వేశారు. సోమవారం చింపి వేసిన వ్యక్తులపై గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పెగడపల్లి ఎస్సై కిరణ్ కి సోమవారం వినోద్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీ రాజం, లింగాపూర్ దళిత సంఘం నాయకులు తడగొండ సంతోష్, చెనల్లా సుమన్, తడగొండ భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 సెప్టెంబర్ 2025



# డిగ్రీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు

- అపోలో 201 డిగ్రీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు
- అధ్యాయ్-2025లో వీసీ డా. హెచ్. వినోద్ భట్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 01: ది అపోలో యూనివర్శిటీలో యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకే భాగస్వామ్యంతో నిర్వహించే బి.టెక్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంలో తాజాగా ప్రవేశం పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం అధ్యాయ్ 2025 సోమవారం డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపోలో యూనివర్శిటీ ప్రతిష్టాత్మకమైన యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకేతో కలిసి విద్యార్థులకు గ్లోబల్ స్థాయి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రెండు సంవత్సరాలు ఇక్కడ, మిగిలిన చదువు యుకేలోని యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్ లో పూర్తి చేయనున్న బి.టెక్ సిఎస్ డిగ్రీ ప్రోగ్రాం విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధన, అభ్యాసం, పరిశోధన వాతావరణం అనుభవించే అరుదైన అవకాశం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్ధి మార్పిడి, పరిశోధన, గ్లోబల్ సర్టిఫికేషన్ లో పాల్గొని, దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన కెరీర్ అవకాశాలను సొంతం చేసుకో గలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ రామయ్య ఇటుమల్ల, అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వివేకానందన్, ఇంటర్నేషనల్ ఆఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కీర్తన థాంకచాన్, డాక్టర్ హిమబిందు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం



- కోరుట్లలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సమాజంలోని వెనుకబడిన వర్గాల కోసం, ముఖ్యంగా దళితులు, బీసీలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళల కోసం జీవితాంతం పోరాటం చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కోరుట్లలో సోమవారం ఘన స్వాగతం అందుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల లోని జి.ఎస్. గార్డెన్ లో వికలాంగుల చేయూత, పెన్షన్ దారుల నియోజకవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ వికలాంగులతో కలిసి ఆత్మీయంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో స్వాగతం పలికారు.

### హక్కుల సాధనకు ఉద్యమ పిలుపు

ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, 'ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రకటించడం ఒక్కటే కాదు, వాటిని నిజంగా అర్హులైన వారికి అందించడం ప్రధాన బాధ్యత. వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్‌లు ప్రస్తుతం సరిపోవు. కనీసం జీవనాధారం దక్కేలా పెంచాల్సిన అవసరం ఉంద'ని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసి ప్రభుత్వానికి నిజమైన ప్రజల గొంతు వినిపిద్దామని పిలుపునిచ్చారు.

### డాక్టర్ పేట భాస్కర్ ఆవేదన

ఈ సందర్భంగా డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ, 'వికలాంగులు సమాజంలో వెనుకబడకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. కేవలం పింఛన్లే కాదు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక శిక్షణ, ఆరోగ్య సదుపాయాలు కూడా కల్పించాలి. ప్రతి గ్రామంలో వికలాంగులకు చేయూత కేంద్రాలు ఏర్పాటు చేయాల'ని అభిప్రాయపడ్డారు. సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వికలాంగులు, మహిళలు, వృద్ధులు తరలివచ్చారు. వేదిక నిండా జేజేలు, నినాదాలు మార్మోగాయి. అనేక మంది హాజరైన ప్రజలు తమ సమస్యలను కూడా నాయకులకు నేరుగా వివరించారు. ముఖ్యంగా పెన్షన్ పొందడంలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులు, వైద్య సదుపాయాల లోపం, ఉపాధి లభ్యత వంటి అంశాలను వారు ప్రస్తావించారు.

### మంద కృష్ణ మాదిగ పోరాట పంథా

గతంలో సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నడిపిన మంద కృష్ణ మాదిగ, మాదిగ రిజర్వేషన్ల సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఆయనకు లభించిన పద్మశ్రీ అవార్డు ఈ పోరాటాలకు ప్రతీకగా భావించబడుతోంది. కోరుట్లలోని ఈ సభలోనూ ఆయన పోరాట పంథానే ప్రతిధ్వనించింది.

### సమాజం కోసం ఏకతా అవసరం

సభలో పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే శక్తి ప్రజల ఏకతాలోనే ఉందని, అందుకు అందరూ ఒకే వేదికపై రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి వికలాంగులు తమ హక్కుల సాధనకై సంఘటితమై ముందుకు సాగితే తప్పక విజయాలు సాధ్యమని నొక్కి చెప్పారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### ఎం తిరుమలరెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏ ఏ డబల్యు లో ఇంటింటా పింఛన్ల కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు.. సెప్టెంబర్ నెల కు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు గుర్తు చేశారు. సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారాన్ని నమ్మొద్దు అని ప్రజలకు సూచించారు. టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీకున లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే అధికారులు పంపిణీ చేసేలా చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సి.వెంకట ప్రసాద్, రావిళ్ల గిరి, మాజీ సర్పంచ్ రామభద్ర, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, గంగయ్య, నీలవర్ణం, చిన్న స్వామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపీ, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కు 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 25 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, నరేంద్ర లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాగా రిజర్వాయర్ కాలనీ లోని మా ఇంటి వద్ద ఖాళీ లో చెత్త వేస్తున్నారు పరిష్కరించాలని, గొల్లవాని గుంట నందు సీసీ రోడ్లు వేయాలని, భర్త మరణించాడు ఆస్తి పన్ను తన పేరుకు మార్చాలని, ఎస్.జి కాలని లోని మునిసిపల్ స్కూల్ నందు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసి, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని, యు డి ఎస్ సమస్య పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఉపాధ్యాయనగర్ ప్రధాన మార్గంలో ఆక్రమణలు తొలగించాలని, సాయి విష్ణు లే అవుట్ నందు ఆపేసిన డ్రైన్ నిర్మాణం చేయాలని కోరారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతిక పద్ధతులతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. కొత్త కంట్రోల్ రూమ్ ద్వారా నేర నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, అలాగే ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు మరింత సమర్థవంతంగా చేపట్టే అవకాశం కలుగుతుందని ఎస్పీ తెలిపారు.

**ప్రజలకు వేగవంతమైన సేవలు :** ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులు పోలీస్ శాఖలో చేరడం వలన ప్రజలకు మరింత వేగంగా సేవలు అందే అవకాశం ఉందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి సంఘటనను క్షణక్షణం పర్యవేక్షించవచ్చని, సీసీ కెమెరాలు, డిజిటల్ పరికరాల ద్వారా నేరస్తుల కదలికలు, అనుమానాస్పద పరిస్థితులను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే చర్యలు తీసుకునే వీలుంటుందని వివరించారు.

**ప్రజా ప్రతినిధుల ప్రశంసలు :** కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ రాములు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం మెట్ పల్లి ప్రజలకు భద్రతా పరంగా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పోలీస్ శాఖ సాంకేతికతను వినియోగించుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో సిఐలు అనిల్ కుమార్, సురేష్ బాబు, ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ఎస్పీ అశోక్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

### సమీక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వెల్లడి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా పాడి గేదెల పెంపకం యూనిట్ల అమలు తీరుపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. పొదుపు మహిళలకు పాడి గేదెలు ఇవ్వడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి, ఆర్థిక అభివృద్ధిలోకి పయనిస్తారని కలెక్టర్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 70 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 16వేల పొదుపు సంఘాలకు గేదెలు, మేకలు, గొర్రెల యూనిట్లు స్థాపించాలన్నారు. మిగిలిన వారికి పౌల్ట్రీ, గడ్డి నాటడం వంటి తదితరమైన యూనిట్లు మంజూరు చేయాలన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధితో లక్షాధికారులను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటిల్లో ప్రధానంగా 12,500 గేదెల పెంపకం యూనిట్లు స్థాపించాలన్నారు. ఈ యూనిట్ లను స్థాపించడానికి సామాజిక పెట్టుబడి నిధి, శ్రీనిధి, ఉన్నతి పథకం, బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదపాయం కల్పించాలన్నారు. శ్రీనిధి కింద ఇప్పటికే రూ.260 కోట్ల రుణాలు జిల్లాకు కేటాయించినట్లు వివరించారు. ఇప్పటివరకు 72 గేదెల యూనిట్లను లబ్ధిదారులకు అందించామన్నారు. అలాగే 25 అరకు కాఫీ సెంటర్లు జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండల సమాఖ్య ద్వారా ప్రతిరోజు రెండు పర్యాయాలు సమీక్షలు నిర్వహించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 2,500 గేదెల యూనిట్లు, పర్చూరులో మూడువేల యూనిట్లు, చీరాలలో ఒక వెయ్యి యూనిట్లు, బాపట్లలో 1500, రేపల్లెలో 2000, వేమూరులో 2500 యూనిట్లు సమర్పించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రతిరోజు మండల స్థాయిలో నాలుగు గేదెల యూనిట్లు మంజూరు చేస్తే లక్ష్యం త్వరగా చేరుకోగలమన్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర, గ్రామ, మండల స్థాయి వెలుగు సిబ్బంది చిత్త శుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఎల్ డి ఎం శివకృష్ణ,, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## వినాయక నిమర్జనం సందర్భంగా డీజే లకు అనుమతులు లేవు.

**వికారాబాద్ సిఐ భీమ్ కుమార్.**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలో వినాయక నిమర్జనం సందర్భంగా డీ జే లకు పరిమిషన్ లేవు అని వికారాబాద్ సిఐ భీమ్ కుమార్ తెలిపారు. ఇందుములముగా తెలియపరచునది ఏమనగా, నిన్న అనగా తేది 31.08.2025 నాడు కమల నగర్ ఏరియా లో వినాయక నిమర్జనం సందర్భంగా కొందరు వ్యక్తులు గొడవకు దిగి, అక్కడి ప్రజల శాంతి కి భంగం కలిగించారు., అట్టి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది, కావున వినాయక నిమర్జన నిర్వాహకులకి పోలీస్ వారు తెలియ పరచునది ఏమనగా, వినాయక నిమర్జనం శాంతి యుతంగా అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజల శాంతికి విఘాతం కలుగకుండా జరుపుకోవాలి, ఇట్టి ప్రజా శాంతికి భంగం కలిగించిన విద్వేషాలు రెచ్చగొట్టినా, నిభందనలు ఉల్లంగించినా పోలీస్ వారు అట్టి ఇంచార్గిలపై చట్ట పర చర్య తీసుకోన బడుతుంది, నిమర్జనం లో డి జె అనుమతి లేదు, డి జె ని వాడితే యజమాని పైన, డి జె వాడిన నిమర్జనం నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఇంటింటికి తిరిగి యన్ టి ఆర్ పెన్షన్ అందించిన నాయకులు**



**నేటి సాక్షి రామచంద్రాపురం :** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోరా హరిప్రసాద్ అన్నారు మండలంలోని కొత్త కండ్రిగ, మిట్ట కండ్రిగ గ్రామాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేశారు ఈ సందర్భంగా కోరా హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వా లక్ష్యమని టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా వికలాంగులకు, వృద్ధులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ ను 200నుంచి 4000 వరకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అదేవిధంగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు పంపిణీ, దీంతోపాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు త్వరలో కొత్త పెన్షన్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో లెక్కల మహేష్ నాయుడు,, లెక్కల సురేంద్ర నాయుడు,కొత్త కండ్రిగ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రమౌళి, మిట్ట కండ్రిగ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేమాని మునిరత్నం నాయుడు,తులసి బాబు నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బిసిలకు 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**ఆలేటి రాంబాబు**



**నేటి సాక్షి పాలేరు,సెప్టెంబర్ 1:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ నాయకులు ఆలేటి రాంబాబు హర్ష వ్యక్తం చేశారు . రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం శుభపరిణామం అని అన్నారు. ఈ నిర్ణయం పట్ల బిసి లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని, బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు, బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా ఉండాలని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సహాకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఎంబీసీల తరుపున కృతజ్ఞతలు తెలిపారు

# నేర నియంత్రణలో సీసీ కెమెరాల మూడో నేత్రం






- మెట్‌పల్లిలో 70 కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నేరాలను అరికట్టడంలో, కేసుల ఛేదనలో, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మెట్‌పల్లి పట్టణంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను సోమవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలుగా మారాయని తెలిపారు.

### నేర నిరోధంలో కీలకం

ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలిలో సీసీ కెమెరాలు ఉంటే నేరస్థులకు భయం కలుగుతుందని, అలా చేస్తే నేరాలు గణనీయంగా తగ్గిపోతాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారానే అనేక కేసులు ఛేదించగలిగామని, నిందితులను అరెస్టు చేయగలిగామని, ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఇవి బాగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

### పోలీసులకు మూడో నేత్రం

రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, దోపిడీలు జరిగిన సందర్భాల్లో నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు పోలీసులకు మూడో నేత్రంలా మారుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ పరికరాలు ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు బలమైన భరోసా ఇస్తున్నాయని అన్నారు.

### ప్రజలే ముందుకు రావాలి

నేర రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలందరూ ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఒక్క పోలీస్ శాఖ కృషితో మాత్రమే నేరాలను పూర్తిగా అరికట్టలేమని, ప్రజల సహకారం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

### స్థానికుల సహకారం ప్రశంసనీయం

మెట్‌పల్లిలో తక్కువ సమయంలోనే కెమెరాలు ఏర్పాటు చేయడంలో పోలీసులకు సహకరించిన వ్యాపారవర్గాలను, స్థానికులను ఎస్పీ అభినందించారు. ఈ స్ఫూర్తితో పరిసర గ్రామాలు, పట్టణాలు కూడా కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు రావాలని సూచించారు.

### అనుమానాస్పద కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించిన వెంటనే 100 నంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. సమయానుకూల సమాచారం అందితే నేరస్థులను సులభంగా పట్టుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సీఐ అనిల్, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ

- పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పాలన
- మాట ఇచ్చి చేసిచూపిన ఘనత సీఎం చంద్రబాబుదే
- కోనంకిలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని, పింఛన్ పెంపు పై ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేసి చూపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం పేదల సేవలో భాగంగా కోనంకి గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది తోపాటు ఉదయం 8 గంటలకు పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎలా ఉందంటూ అవ్వతాతలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి 4000 పెన్షన్ అమలు చేశారని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి బాటలు వేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మలి వయసులో ఉన్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవనం సాఫీగా సాగేలా పింఛన్ పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగదన్నారు. ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా మరో నెల రెండు నెలలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రంగాన్ని ఆదేశించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రశాంతి,ఇన్చార్జ్ ఎండిఓ రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి సురేష్, ఏసుపాదం, వీరవల్లి శ్రీరాములు, సుబ్బారావు, కాజారావు, రమేషు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం



- పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో పలు సమస్యలు 57 మంది అర్జీదారులు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 57 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచారించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ ఏ.నాగేశ్వరరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే - అధికారులు పట్టించుకోండి అయ్యా



**నీటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో రహదారి అధ్వానంగా తయారయ్యాయి. ఏండ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు కష్టంగా మారింది. అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్లన్నీ సముద్రాన్ని తలపించేలా అద్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనదారులతో కొద్దిగా ఉండే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి వర్షం నీటికి సముద్రం గా మారింది. రెండు అడుగుల నీరు లోతులో నడవడం తో ప్రజలు అవస్థ పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని గోతులుగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీనికి తోడు ఎత్తు ఫలాలుగా మారినా రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే ప్రజల ప్రయాణం సజావుగా సాగుద్ది. రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లేక వర్షపు నీరు నిల్వ ఉంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటితో దోమలతొ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మండల స్థాయి అధికారికి. గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు, ప్రయాణికులు తెలియపరిచారు

# ఎడిఇ మనోహర్ సేవలు చిరస్మరణీయం

- 'ప్రజలకోసం అహర్నిశలు కష్టపడ్డ..ఎడిఇ మనోహర్ సేవలు చిరస్మరణీయం
- మెట్‌పల్లిలో విద్యుత్ శాఖ ఏడీ దురిశెట్టి మనోహర్ పదవీ విరమణ సభలో అతిథులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జీవితాంతం ప్రజల కోసం పనిచేసి, 'విద్యుత్ శాఖ'లాంటి కీలకమైన సేవలో ఎప్పుడూ సమయానికి అందుబాటులో నిలిచి అందరి మన్ననలు పొందిన విద్యుత్ శాఖ అధికారి దురిశెట్టి మనోహర్ సోమవారం పదవీ విరమణ చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొని ఘనంగా సన్మానించారు.

### సేవలో అంకితభావం - జువ్వాడి ప్రశంసలు

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ 'మనోహర్ 35 ఏళ్ల ప్రయాణం కేవలం ఉద్యోగం కాదు, అది నిజమైన ప్రజాసేవ. విద్యుత్ శాఖలో ఎప్పుడు సమస్యలు తలెత్తినా రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసి, ప్రతి ఇంటికి వెలుగు అందించడంలో ఆయన పాత్ర మరపురానిది. అధికారిగా మాత్రమే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజల కోసం కష్టపడ్డార'ని కొనియాడారు.

### ఇబ్బందుల్లో ప్రజలకు అండ

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైన ప్రతిసారీ, తన బృందంతో కలిసి వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు చూపిన వ్యక్తి మనోహర్ అని ఆయన అన్నారు. 'సాంకేతిక పరమైన అవగాహనతో పాటు, మానవీయ దృక్పథం కలిగిన అధికారి అందరికీ ఆదర్శమ'ని నర్సింగ రావు పేర్కొన్నారు.

### సమాజానికి మార్గదర్శకం

'ఇకపై పదవీ విరమణ తర్వాత కూడా తన అనుభవాన్ని సమాజానికి పంచుతూ, యువ ఇంజనీర్లకు మార్గదర్శకత్వం అందించాలని కోరుకుంటున్నాం. మనోహర్ లాంటి అధికారులు ఉంటే ప్రజలు ఎప్పుడూ ఇబ్బంది పడరని చెప్పడానికి గర్వపడుతున్నామ'ని నర్సింగరావు అన్నారు.

### మనోహర్ కు ఘన సన్మానం

ఈ సందర్భంగా ఎడిఇ మనోహర్ ను విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలదండలు, శాలువాతో మనోహర్ ని ఘనంగా సన్మానించారు. వక్తలంతా ఏకకంఠంగా ఆయన సేవలను ప్రశంసించారు.

### మధుర జ్ఞాపకాలు పంచుకున్న మనోహర్

ఈ సందర్భంగా తన భావోద్వేగాలను వ్యక్తం చేసిన మనోహర్ నేను చేసినది నా విధి మాత్రమే. ప్రజలు సంతోషంగా ఉంటేనే ఉద్యోగంలో ఆనందం. ఈ సన్మానం నా జీవితంలో చిరస్మరణీయమైన క్షణమ'ని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లు సత్యప్రసాద్,అనుదీప్ లు కూడా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ కేంద్రం లో నీ పి.జె.ఆర్. చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాళేశ్వరం నిర్మాణానికి అయిన ఖర్చు 94 వేల కోట్లలోపే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకులు లక్ష కోట్లు అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రైతులు యూరియా కోసం రోడ్లెక్కి నిరసనలు చేస్తున్నా, కాంగ్రెస్ మాత్రం ప్రజల సమస్యలను పక్కన పెట్టి అసెంబ్లీలో అవాస్తవ ఆరోపణలతో కాళేశ్వరం పేరుపెట్టి ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. రైతులకు మద్దతుగా నిలిచిన తమపై మర్పల్లి, వికారాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, "ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ బీసీ కమిషన్ మెంబెర్ శుభ ప్రద్ పటేల్, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేకల చంద్రశేఖర్ రెడ్డి, మండల వైస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడగల అశోక్, పట్టణ కార్యనిర్వాహణ అధ్యక్షులు సుభాన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు గయాజ్, మమ్మద్ షేఫీ, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలి

- సెప్టెంబర్ 9 న ఛలో హైదరాబాదు చేయూత పెన్షన్ దారులు లక్షలాది మంది తరలాలి.
- రాయికల్ లో పెన్షన్ దారుల సన్నాహాక సదస్సు
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.



**నేటి సాక్షి, రాయికల్:** ప్రభుత్వంపై పెన్షన్ దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లక్షల మంది తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాయికల్ మండల కేంద్రంలో శివాజీ రెడ్డి గార్డెన్ లో జరిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ. వికలాంగులకు 6000 వేలు, సమస్త చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు సెప్టెంబర్ 8 లోపే పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వం నిలదీస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని మహాజననేత హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, రాయికల్ మండలం ఇంచార్జ్ నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్, దివ్యాంగుల మండల అధ్యక్షులు సామర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిసాన్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు మత్తు, మీసాల సాయిలు, బెక్కం వెంకటేష్, పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన కేజీఆర్ స్కూల్ విద్యార్థిని

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** క్రీడల్లో ప్రతిభ కనబరిస్తూ జగిత్యాల జిల్లా విద్యార్థిని జాతీయస్థాయికి ఎంపికై గర్వకారణంగా నిలిచింది. కేజీఆర్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధన్వి, ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో మెరుగైన ప్రతిభతో రాణించి 75వ జూనియర్ నేషనల్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ టీమ్‌లో చోటు దక్కించుకుంది.

### సెప్టెంబర్ 2 నుంచి లూధియానాలో జాతీయ పోటీలు

సుధన్వి పాల్గొనబోయే జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు పంజాబ్‌లోని లూధియానా నగరంలో జరగనున్నాయి.

### కోచింగ్‌లో ప్రతిభకు మెప్పు

స్క్రిమ్మ్ బాస్కెట్ బాల్ అకాడమీ ఫౌండర్ శ్రీరామ్, సంపత్, విజ్ఞాన్ ఇచ్చిన శిక్షణతో తన ప్రతిభను నిరూపించుకోగలిగానని విద్యార్థిని సుధన్వి ఆనందం వ్యక్తం చేసింది. జగిత్యాల జిల్లా నుంచి తమ విద్యార్థిని జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని కేజీఆర్ స్కూల్ కరస్పాండెంట్ గంగారెడ్డి అభినందనలు తెలిపారు. విద్యార్థిని నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు, క్రీడాభిమానులు సుధన్విని ఘనంగా అభినందించారు.



# కృత్రిమంగా ఏర్పాటుచేసిన వినాయక కొలను

పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు తవిడబోయిన గిరిబాబు



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 1 :** రామంతపూర్ డివిజన్లో గాంధీనగర్ క్రింది వైపు 100 ఫీట్ రోడ్స్ కు ఆనుకొని వినాయక నిమజ్జనం కోసం జ జిహెచ్ఎంసి కొత్తగా కృత్రిమంగా ఏర్పాటు చేసిన కొలను ను పరిశీలించిన రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, సర్వే మురళీ గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, టి. ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా అక్కడ ఉన్న జిహెచ్ఎంసి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకొని ఈ కృత్రిమ కొలనును రామంతపూర్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన 5 ఫీట్ల లోపు వినాయక మండపాలను నిమజ్జనం చేయడానికి రామంతపూర్ ప్రజలను ఉపయోగించు కోవాల్సిందిగా కోరడం జరిగింది.

# అన్నదానంతో ఆధ్యాత్మిక సేవ

మల్లిఖార్జున యూత్ స్ఫూర్తిదాయక కార్యక్రమం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు యెఖీన్ పూర్ లో మల్లిఖార్జున యూత్ సభ్యులు స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తిశ్రద్ధలతో గణపతి బప్పకు అర్చనలు నిర్వహిస్తూ అన్నదాన ప్రసాద వితరణను ఆచరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఫుడ్ పార్శిల్స్‌ను కోరుట్ల పట్టణంలోని భక్తులకు, అవసరమైన వారికి పంపిణీ చేశారు. వినాయకుని కృపతో ప్రతి ఒక్కరికీ సంతృప్తి కలగాలని, సమాజంలో సేవా భావం పెంపొందాలని ఆకాంక్షించారు. సేవే మానవ ధర్మమని నమ్ముతూ మల్లిఖార్జున యూత్ చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానికులకు ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ అన్నదాన ప్రసాదవితరణలో మల్లిఖార్జున యూత్ సంఘ సభ్యులు అధ్యక్షులు ఒల్లెం వెంకటేష్,కచ్చు రాజ్ కుమార్, మనోజ్,ఒల్లెం అజయ్,చెట్ల మనీష్,ఒల్లెం మల్లిఖార్జున్, సిరిసిల్ల అజయ్, గాంధారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

కొల్చారం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు



**నేటి సాక్షి ( భూమయ్య) మెదక్ జిల్లా.కొల్చారం:** ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని

రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి వచ్చిందని, చెప్పులు, ఆధార్ కార్డ్స్ వరుసలో పెట్టి యూరియా తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఉదయం నుండి రాత్రి వరకు ఉన్నా యూరియా దొరుకుతుందో లేదో అనే భయం రైతుల్లో ఉందని,రాష్ట్ర మంతా యూరియా కోసం రైతులు రోడ్డు పైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని,సకాలంలో యూరియా దొరకక మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సొసైటీ లో ఇంత ఘోర పరిస్థితి ఎప్పుడు జరగలేదని సంతోష్ రావు అన్నారు. జిల్లా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కొల్చారం మండలానికి యూరియా వచ్చేలా చూడాలని సంతోష రావు విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కడా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కోడంగల్ లో సోమవారం కడా అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.కడా అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్ ను కేటాయించి నీధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు.మంజూరైన పనులకు ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం కాకుండా జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అభివృద్ధి పనులు చేసే క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్త లతో పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలల్లో చేపట్టవలసిన మోడ్రన్ టాయిలెట్ ల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కేజీబీవీ లలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సౌకర్యవంతగా ఉండేందుకు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో ముందస్తుగానే ఇరిగేషన్, విద్యుత్తు, మిషన్ భగీరథ, అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనులకు పూనుకోవాలని కలెక్టర్ తెలిపారు.మున్సిపాలిటీలో చేపట్టే పనులు నాణ్యతతో ఆదర్శంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి , ఇఇ సత్యనారాయణ రెడ్డి, సీపీఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ రవి కుమార్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్ లతో పాటు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు





## జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుందని, అలాంటి అరుదైన గుణాలతో విద్యుత్ శాఖలో సేవలందించిన డిఈ దురిశెట్టి మనోహర్ అందరికీ ఆదర్శంగా నిలిచారని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఎన్పీడీసీఎల్ డిఈ మనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. సోమవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో టీజీ ఎంపీడీసీఎల్ డీఈగా పనిచేసిన దురిశెట్టి మనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి దురిశెట్టి అనుదీప్, మనోహర్ కుమారుడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సత్య ప్రసాద్, మనోహర్ తన ఉద్యోగ కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేసి విద్యుత్ శాఖలోనే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒక ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

### మనోహర్‌ను ఘనంగా సన్మానించిన అధికారులు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తే ప్రజలలోనూ, సహచర ఉద్యోగులలోనూ మంచి గుర్తింపు సంపాదించవచ్చని చెప్పారు. పదవీ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వాములు కావాలని, కుటుంబ సభ్యులతో సమయాన్ని గడుపుతూ జీవనాన్ని సార్థకం చేసుకోవాలని సూచించారు.దురిశెట్టి మనోహర్‌ను కలెక్టర్ సత్య ప్రసాద్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. మనోహర్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్న అధికారులు ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజా సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యుత్ శాఖకు మనోహర్ వన్నె తెచ్చారని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి దురిశెట్టి అనుదీప్, విద్యుత్ శాఖ అధికారులు, సహచరులు, బంధువులు పాల్గొని మనోహర్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# భారీ వర్షాలు, వరదలపై సీఎం సమీక్ష






- 72 గంటల హై-అలర్ట్
- సెక్రటేరియట్‌లో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ - అధికారులు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, పెరుగుతున్న వరద పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సెక్రటేరియట్‌లో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయం సాధించారు.

### మంత్రులు, అధికారులు హాజరు

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సహా పలు విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు.

### 72 గంటల అత్యవసర అప్రమత్తత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజులపాటు (72 గంటలు) రాష్ట్రవ్యాప్తంగా హై-అలర్ట్ కొనసాగించాలని ఆదేశించారు. ఈ వ్యవధిలో ప్రభుత్వ ఉద్యోగులందరి సెలవులు రద్దు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ చర్యలకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

### ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు

ఐఎండి హెచ్చరికల ప్రకారం రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో, ముందస్తు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే హెలికాప్టర్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించి ప్రాణరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, రవాణా వంటి ప్రాథమిక సేవలు అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

### సమాచార ప్రసారం %-% టోల్ ఫ్రీ నంబర్లు

జనాభా సురక్షితంగా ఉండేలా ప్రతి జిల్లాలో హెల్ప్‌లైన్ నంబర్లు, టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వాతావరణ సూచనలు, అత్యవసర సమాచారం ప్రజలకు వేగంగా చేరేలా సమాచార ప్రసార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

### ఐటీ ఉద్యోగులకు వర్క్-ఫ్రం-హోమ్

రవాణా ఇబ్బందులను తగ్గించేందుకు ఐటీ ఉద్యోగులకు వర్క్-ఫ్రం-హోమ్ అనుమతించాలని నిర్ణయించారు. ప్రజలు అత్యవసర అవసరాల కోసం మాత్రమే బయటకు రావాలని, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

### నష్టాల అంచనా %-% రైతుల సహాయం

వర్షాలు, వరదల కారణంగా పంటలు, గృహాలు, ఆస్తులకు జరిగే నష్టాలను వెంటనే అంచనా వేసి, తగిన పరిహారం చెల్లించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పోచారం ప్రాజెక్ట్ ప్రస్తావన

ఈ సమావేశంలో పోచారం ప్రాజెక్ట్ సాంకేతికంగా శతాబ్దపు అతిపెద్ద వరదను సైతం తట్టుకొని నిలిచిందని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రాజెక్టుల భద్రతను నిర్ధారించేలా మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్ష ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలను వేగవంతం చేయాలని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రతను ప్రథమ కర్తవ్యంగా తీసుకొని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలపై మోహిత్ రెడ్డి సమీక్ష



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలపై ఆలయ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 24వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని, భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయల సిబ్బంది, గ్రామపెద్దలకు సూచించారు. అలాగే గతంలో జరిగిన బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఎదురైన సమస్యలను అదిగమించి ఎక్కడా లోపం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు చేసే అలంకరణలో తక్కువ చేయరాదని, గ్రామంతో పాటు ఆలయ పరిసరాలను అత్యద్భుతంగా ముస్తాబు చేయాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన బ్రహ్మోత్సవాలకు ఏమాత్రం తగ్గకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామంలో స్వామి, అమ్మవార్ల వాహనసేవలు జరిగే సమయంలో హారతులు అందించేందుకు వచ్చే భక్తులకు తోపులాట లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుమల తరహాలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున స్థానిక పోలీసుల సహాయం కూడా తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలకు కళాకారాలు, వాయిద్య కారులను తీసుకురావాలన్నారు. ముందుగానే ఆలయం తరపున వారికి బ్రహ్మోత్సవ ఆహ్వానంతో పాటు భద్రతాపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన భద్రత కల్పించేలా వినతి పంపాలన్నారు. ఈ సమీక్షలో ఆలయ ఈవో సుబ్బరామిరెడ్డి, ఇతర సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎస్ విద్రోహ నిరసన



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 1 :** టీజీ ఈజే ఏసీ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఎస్ విద్రోహ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనీ,1 సెప్టెంబర్ 2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరికీ విధానం అమలు జరుగుతుందన్నారు. ఈ విధానం అమలు ద్వారా చాలామంది ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందన్నారు. అందువల్ల సిపిఎస్ ను రద్దు చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు కే శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఇజెఏసి భాగస్వామ్య సంఘాల. బాధ్యులు మాట్లాడారు. ఎన్జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, చంద్ర నాయక్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే. రవికుమార్, ఎన్ వెంకటేష్, డిటిఎఫ్ రవీంద్ర గౌడ్, ఏపీ టీపీ నారాయణమ్మ , రాఘవేందర్, రాందాస్, వెంకటయ్య గౌడ్ , చెన్నయ్య టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీనివాస్, వేణుగోపాల్ మరియు వివిధ భాగంగా సంఘాల నాయకులు, వివిధ మండల బాధ్యులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సిపిఎస్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారనీ కే.శంకర్ తెలియజేశారు.

# అంత నిర్లక్ష్యమైన డ్రైవింగ్ మీకు తగునా..

## కుక్క స్థానంలో మనిషి ఉంటే ఏంటి పరిస్థితి..



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 1:** అసలుకే సంత.. వందల మంది జనాలు ఉండే రద్దీ ప్రాంతం.. చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.. కానీ ఆ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మూగజీవం తీవ్ర గాయాల పాలై ప్రాణాలు కోల్పోయింది.. ఆ స్థానంలో మనిషి ఉంటే పరిస్థితి ఏమిటి.. నిండు ప్రాణాలు గాలిలో కలిసేవి..కూసుమంచి మండల కేంద్రంలో వారపు సంత ప్రతి సోమవారం నడుస్తుంది.. సంత సాయంత్రం సమయంలో రద్దీ ఎక్కువగానే ఉంటుంది. సంతకు వచ్చే ప్రజలు రోడ్ కు ఇరువైపుల నుండి రాకపోకలు సాగిస్తారు .. అలాంటి రద్దీ ప్రాంతంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాల్సిన ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంగా పరిమితికి మించిన వేగంతో ర్యాష్ డ్రైవింగ్ వల్ల మూగ జీవం కుక్కను అతివేగంగా ఢీకొట్టింది.. తీవ్ర గాయాలతో విలవిలలాడుతూ మృత్యువాత పడింది.. అవి చూసిన జనాలు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కుక్క మృతి చెందింది ఆ స్థానంలో మనిషి ఉంటే పరిస్థితి ఏందని ఆందోళన వ్యక్తం చేశారు.. పోలీసు లు వారపు సంత సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
2 సెప్టెంబర్ట్ 2025


# ప్రతీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్

- అద్దంకిలో నేటికి 3 వేలకు పైగా ఉచిత సైకిళ్లు పంపిణీ
- విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి) :** అద్దంకి నియోజకవర్గం లోని ప్రతీ హైస్కూల్ విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు జే.పంగలూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీని అసిస్ట్, మేఘా లాంటి వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతీ సంస్థను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదు-పాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం విద్యోన్నతి ఫౌండేషన్ ఒంగోలు వారి సహకారంతో రూ.3 లక్షల ఉపకార వేతనాలను 30 మంది పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, విద్యార్థులు తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో డిగ్రీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు



అధ్యాయ్-2025లో వీసీ డా. హెచ్. వినోద్ భట్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 01: ది అపోలో యూనివర్శిటీలో యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకే భాగస్వామ్యంతో నిర్వహించే BE కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంలో తాజాగా ప్రవేశం పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం అధ్యాయ్ 2025 సోమవారం డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపోలో యూనివర్శిటీ ప్రతిష్ఠాత్మకమైన యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకేతో కలిసి విద్యార్థులకు గ్లోబల్ స్థాయి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రెండు సంవత్సరాలు ఇక్కడ, మిగిలిన చదువు యుకేలోని యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్ లో పూర్తి చేయనున్న BE సిఎస్ డిగ్రీ ప్రోగ్రాం విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధన, అభ్యాసం, పరిశోధన వాతావరణం అనుభవించే అరుదైన అవకాశం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాముల ద్వారా విద్యా ర్థులు అంతర్జాతీయ విద్యార్థి-అధ్యాపక మార్పిడి, పరిశోధన, గ్లోబల్ సర్టిఫికేషన్ లో పాల్గొని, దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన కెరీర్ అవకాశాలను సొంతం చేసుకోగలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ రామయ్య ఇటుమల్ల, అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వివేకానందన్, ఇంటర్నేషనల్ ఆఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కీర్తన థాంకచాన్, డాక్టర్ హిమబిందు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు వరకు పోరాటం ఆగదు

## ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రంలో 50 లక్షల మంది పెన్షనర్లను మోసం చేస్తోన్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. పెన్షన్ల పెంపు, సంక్షేమ పథకాల బలోపేతం కోసం విప్లవాత్మక ఉద్యమానికి పిలుపునిచ్చారు.

### ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపాటు

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జివిస్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన పెన్షనర్ల బహిరంగ నియోజకవర్గ సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడుతూ, 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిర్లక్ష్యం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

### సెప్టెంబర్ 9న భారీ బహిరంగ సభ

హైదరాబాద్‌లో సెప్టెంబర్ 9న జరగనున్న పెన్షనర్ల బహిరంగ సభకు పెన్షనర్లు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టడమే లక్ష్యంగా బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.

### సంక్షేమ హామీలపై స్పష్టత

ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు వంటి అంశాలపై తాను దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నానని గుర్తుచేశారు.

వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధుల పెన్షన్లు డబుల్ చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### విపక్షాలపై విమర్శలు

విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదల సమస్యలు విస్మరణకు గురవుతున్నాయని మండిపడ్డారు. తాను ఎప్పుడూ అణగారిన వర్గాల పక్షానే నిలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసా ఇచ్చే బ్రాండ్‌గా కొనసాగుతుందని తెలిపారు. ఈ సదస్సులో మందకృష్ణ మాదిగను పెన్షనర్లు, విపక్ష నేతలు, కార్యకర్తలు మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పోరాట పటిమను వివరిస్తూ పేపర్, ఆడియో క్లిప్పింగ్స్‌తో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి లక్ష్మణ్, దయ్యాల హనుమంతు, మాట్ల బుచ్చయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, జంబుకు నర్సయ్య, ఎండి ఫిరోజ్ బాబా, ఓం ప్రకాష్, గట్ల సాయి ప్రసాద్, ఎర్ర నర్సయ్య, అఖిల్ రెడ్డి, రెడ్ల రమేష్, కేరళ శ్రీను, ఓదురి రాజు, గోండు రాజకుమార్, చెన్నారెడ్డి, బుక్కీ లత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

## పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (జే.పంగులూరు) :** అర్హులైన పింఛన్దారులకు జే.పంగులూరు గ్రామంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్లను మంత్రి అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచినట్లు మంత్రి గొట్టిపాటి చెప్పారు. తొలి సంతకం పింఛన్ల పెంపు మీద పెట్టినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు మంత్రి వివరించారు. అనంతరం జే.పంగలూరు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1027 మందికి సీఎంఆర్ఎఫ్, 132 మందికి ఎల్ఓసీలను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# బిసి 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

## టిపిసిసి రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 1 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయమని టి పి సి సి రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. దేవరకద్రలో సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలు ఆయన ఈ విషయాన్ని పేర్కొన్నారు. పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఎ)కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయన్నారు. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసు కురావాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ నిర్ణయం పట్ల %దీజ% లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్ తో కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు, బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైం దన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఈ రాష్ట్ర ప్రజలంతా అండగా ఉండాలన్నారు. బీసీ రిజర్వేషన్ ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు టిపిసిసి రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ టి సి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వాసవి మాత ఆలయంలో వినాయకుడికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదిన వేడుకల సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టపల్లిలో వినాయకుడికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పుట్టపల్లిలో సోమవారం వినాయకుడికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు సందర్భంగా ప్రతిష్టించిన వినాయకుడికి ఈ పూజలు నిర్వహించారు. పూజారి మఠం సురేష్ స్వామి అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వినాయక చవితి నవరాత్రి వేడుకల సందర్భంగా వినాయక మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

**మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 1 :** బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకమని పాలమూరు జిల్లా డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు.పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, అట్టి బిల్లులను ఉభయ సభలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించింది.అనంతరం బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ మరియు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి, డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. నమ్మకం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నమ్మకమని పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్చట్టాల్లో 50 శాతం పరిమితి ఇప్పుడు బీసీలకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285 ఎ ని సవరించి, అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశామనన్నారు. గతంలో అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బిల్లులను, ఆమోదించి గవర్నర్ కు పంపించామని, హైకోర్టు ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్డినెన్స్ తెచ్చామని, అది కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో గత నెల 31న శాసనసభలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడిని నమోదు చేయాలి

**పాఠశాల బోర్డు, రిజిస్ట్రేషన్ ఒకటే ఉండాలి**

**మూసివేసిన పాఠశాలల రికార్డ్స్ ఎంఆర్సి కేంద్రంలో సమర్పించాలి**

**ఎంఈఓ బాలు నాయక్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రతి విద్యార్థికి అపార్ ఐడి ని నమోదు చేయాలని మండల విద్యాధికారి బాలు నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ బాలు నాయక్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి వివరాలు యుడైస్ ప్లేస్ లో నమోదు చేయగలరని, ఏడు సంవత్సరాలు గల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలని, ప్రతి విద్యార్థి కి అపార ఐడి జనరేట్ చేయ వలనని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండవలని, పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండవలెను, మూసివేసిన పాఠశాలలు రికార్డులు ఎంఆర్సి కేంద్రానికి అప్పగించవలని, లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అడ్మిషన్ రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నతో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం

- విజన్ 2020 విజయవంతం చేసిన స్వాప్నికుడు
- నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047కి సీఎం శ్రీకారం
- రూ.500 కోట్లతో జన్మభూమి 2.0 కి శ్రీకారం
- పేదరిక నిర్మూలన కోసం పీ-4 విధానం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** పేదల సంక్షేవ-ంమే లక్ష్యంగా సంస్కరణలకు రూపకల్పన చేసి, సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, విజన్ అనే ఆయుధంతో తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వాప్నికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా 30 ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995 ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నవంబర్ 1న "ప్రజల వద్దకు పాలన" అనే మహోన్నత కార్యక్రమంతో రాష్ట్రంలో నూతన ప్రగతికి బాటలు వేశారు. దశాబ్దాలుగా కార్యాలయాలకే పరిమితమైన పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చి, పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధికారులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించి నిజమైన ప్రజా పాలనకు నాందిపాలికారన్నారు. 1997 జనవరి 1 జన్మభూమి కార్యక్రమంతో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో శ్రమదానం, సమగ్ర గ్రామీణాభివృద్ధి, మైక్రో-ప్లానింగ్ను ప్రోత్సహించారన్నారు. రాష్ట్రా అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు. జన్మభూమితో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా పంచాయతీరాజ్ శాఖను బలోపేతం, గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి సదుపాయాలు అవసరమో గుర్తించి.. వాటిని పరిష్కరించారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేసి పంచాయతీలను బలోపేతం చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లతో జన్మభూమి 2.0 కి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు 1996లో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా చైతన్యంతో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛత, పచ్చదనాన్ని పెంపొందించారన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ-4 విధానానికి శ్రీకారం చుట్టి అమలకు పూనుకున్నారన్నారు. సమాజంలో బీసీలు సంప్రదాయంగా తమ కులవృత్తులను సాంకేతికత, యాంత్రీకరణ, జీవన విధానాల ద్వారా కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "ఆదరణ పథకం" బీసీ వర్గాలకు ఆర్థిక బలాన్ని చేకూర్చిందన్నారు. షెడ్యూల్డ్ కులాల రక్షణ, వారి అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారన్నారు. "పున్నయ్య కమిషన్" సూచలను అమలు చేసి ఎస్సీల రక్షణకు ఒక నిర్దిష్ట కమిషన్ ఏర్పాటు చేశారని. ఎస్సీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలలో అనేక సంక్షేమ పథకాలు,ఎస్సీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, హాస్టళ్ల, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు చేశారన్నారు. స్థానిక సంస్థలను బలపరిచే దిశగా చంద్రబాబు కీలకమైన సంస్కరణలు చేపట్టారని,గ్రామ సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కౌన్సిల్, కార్పొరేషన్ లాంటి స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం వాటా లభించిందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలకు 33% రిజర్వేషన్ అమలులో ఉన్నా, ఆంధ్రప్రదేశ్ లో50% వరకు పెంచారని,ఈ నిర్ణయాలతో వెనకబడిన వర్గాలు, మహిళలు చట్టసభల్లో వారి గొంతును బలంగా వినిపించేందుకు చంద్రబాబు దోహదపడ్డారని పేర్కొన్నారు. 1947 నుండి 1996 వరకు 49 ఏళ్లలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కేవలం 5 వేల మెగావాట్లు మాత్రమే.మొదటి దశ విద్యుత్ సంస్కరణలతో 2004 నాటికి5 వేల మెగావాట్ల ఉత్పత్తి, 2014-19 మధ్య మరో 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చంద్రబాబు విద్యుత్ సంస్కరణల ద్వారా సాధ్యమైందన్నారు. మిలుగు విద్యుత్తో ఉచిత విద్యుత్ ఇవ్వడానికి సాధ్యమైందని. ఇవన్నీ విజన్ 2020, విజన్ 2029 ఫలితాలకు నిదర్శనం అన్నారు. 16నెల్లోనే పట్టిసీమనునిర్మించి గోదావరి కృష్ణా నదులను అనుసంధానించి దేశంలోనే తొలిసారి నదుల అనుసందానంతో చంద్రబాబు చరిత్ర సృష్టించారన్నారు.పట్టిసీమను ఒట్టిసీమ అన్న జగన్ ముఠానే తర్వాత ఫలితాలను చూసి ముక్కున వేలేసుకుందని వెల్లడించారు. పట్టిసీమ వల్ల కృష్ణాడెల్టాలో రూ.60 వేల కోట్ల విలువైన ధాన్యం పంటలు దిగుబడులు సాధించాం, పట్టిసీమ వల్ల రాయలసీమకు అధికంగా సాగునీటి సరఫరా సాధ్యమైందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ను రికార్డ్ టైంలో 72 శాతం పనులు పూర్తి చేశారని, 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మొత్తం రూ.7 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేయగా, అందులో సాగునీటి ప్రాజెక్టులపై రూ.71 వేల కోట్లు ఖర్చు చేసిందని ,పోలవరం పూర్తి అయితే నదుల అనుసంధానంతో కరువు రహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఉండేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020 ద్వారా చంద్రన్న విద్యా విప్లవానికి నాంది పలికిందన్నారు. ఒకకిలోమీటర్ కు ఒకప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల, ఐదు కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల, మండలానికొక ఇంటర్మీడియట్ కాలేజి, రెవెన్యూ డివిజన్ కు ఒక ఇంజనీరింగ్ కాలేజి, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, 54 ఇంజినీరింగ్ కాలేజీలు, 38 వేల పాఠశాలల నిర్మాణం, 2.32 లక్షల ఉపాధ్యాయులను నియమించారని చెప్పారు. జగన్ ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని,నేడు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేయడానికి చర్యలు చేపట్టారన్నారు. కోటి 11 లక్షల మంది సభ్యులతో ఏపీ డ్వాక్రా వ్యవస్థను దేశంలో మొదటి స్థానంలో ఉందంటే అందుకు అధ్యుడు మన చంద్రన్న అన్నారు. విజన్ 2020తో ఉమ్మడి రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబు... నేడు విజన్ 2047 తో నవ్యాంధ్రకుకొత్తబాటలు వేస్తున్నారు. 2047 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిని (%+ణూ%) రూ.308 లక్షల కోట్లు (2.4 ట్రిలియన్ డాలర్లు)కు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షల (42,000 డాలర్లు) కు చేర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో స్వర్ణచదుర్భుజి ఆలోచనతో రహదారుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు... పల్లెల నుంచి పట్టణాలకు మెరుగైన రహదారి వ్యవస్థను ఏర్పాటు చేసి పల్లెల్లో ప్రగతికి బాటలు వేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 27 జాతీయ రహదారులకు రూ.9,500 కోట్లతో పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో విమానాశ్రయాల విస్తరణ ఒక మైలురాయి. చంద్రబాబు దూరదృష్టి, ప్రణాళికాత్మక ఆలోచనలతో దేశంలో తొలి ప్రైవేట్ రంగ విమానాశ్రయం రూపుదిద్దుకుందన్నారు.సమాచార సాంకేతిక రంగంలో (ఐటీ) చంద్రబాబు తెచ్చిన సంస్కరణలు దేశ రూపురేఖలే మార్చేశాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన "హైటెక్ సిటీ" ఆయన విజన్ ఫలితమే అన్నారు. మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలను ఆకర్షించి, హైటెక్ సిటీ, సైబర్ టవర్స్ వంటి ఆధునిక నిర్మాణాల ద్వారా హైదరాబాద్ను ప్రపంచ ఐటీ హబ్ గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ 2020 పేరిట ఒక సమగ్రమైన 20 ఏళ్ల భవిష్యత్ ప్రణాళికను రూపొందించారని.ఆ దూరదృష్టి వల్ల రాష్ట్రం అనేక రంగాలలో వేగవంతమైన పురోగతిని సాధించిందని చెప్పారు.విజన్ 2020 ఐటీ రంగానికి మాత్రమే పరిమితం కాకుండా, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలికసదు-పాయాల వంటి రంగాలలో కూడా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడిందన్నారు. "ప్రతి పేదవాడికి రూ.5కే నాణ్యమైన భోజనం" అందించేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారనీ రోజువారీ కూలీలు, విద్యార్థులు, కార్మికులకు పెద్ద అండగా మారాయన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు



- ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు, మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి:నందికొట్కూరు సెప్టెంబర్ 01 :** అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమేనని, దేశంలోనే టాఫ్ 3 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని, ఆనాడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో నేటికీ అక్కడి ప్రజలు సీఎం చంద్రబాబు గురించే మాట్లాడు కుంటున్నారని, చంద్రబాబు నాయకత్వంలో తాను ఎంపీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం తూర్పు, పరమట ప్రాతకోట గ్రామాల్లో, మిడ్తూరు మండలం కడుమూరు గ్రామాల్లో ఎంపీ నిధులతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించి, అర్హులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఇప్పటికి ప్రజలు సిమెంట్ రోడ్లు, తాగునీటి కుళాయిలు, రక్షత మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు, రైతులకు ఉపయోగపడే ఆయకట్టు రోడ్లు, చెక్ డ్యామ్ లు, కొత్త చెరువుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, సాగునీరు, తాగునీరు అందించిన అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏమీ అభివృద్ధి చేయలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని నియోజకవర్గం ప్రజలే చెబుతున్నారన్నారు. ఆనాడు సీఎం చంద్రబాబు నాయకుడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే నేటికీ అక్కడి ప్రజలు చంద్రబాబును గుర్తుపెట్టుకొని ఆయన సేవలను కొనియాడుతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాల్చి ఉందన్నారు. రాష్ట్రం రైతులకు సాగునీరు అందిస్తూ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నారని, మహిళా పక్షపతిగా సీఎం చంద్రబాబు ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులందరికి తల్లికివందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్ టీ సి లో స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, ఒంటరి మహిళా, వృద్ధులు, వితంతు, దివ్యాంగులు తదితర అర్హులైన వారందరికీ ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మరో 30 ఏళ్లు రాష్ట్రం ఉమ్మడి ప్రభుత్వం కొనసాగేలా ప్రజలు దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పగిడ్యాల ఎం ఆర్ ఓ శివరాముడు, ఎం పి డి ఓ సుమిత్రమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ శివకుమార్, మిడ్తూరు ఎం ఆర్ ఓ శ్రీనివాసులు, ఎం పి డి ఓ రామయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఇగ్బాల్, ఈ ఓ ఆర్ డి సంజన్న, కడుమూరు సర్పంచ్ రత్నమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, భగీరథ రెడ్డి, సీతారామిరెడ్డి, స్వామిరెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, కె. శ్రీనివాసనాయకుడు, రామానాయకుడు, పైడిపాలెం నాగేశ్వరావు, నాగశేషులు, దశరథ రామిరెడ్డి, అల్లి ఉసెన్ తదితరులు పాల్గొన్నారు.